Reg. No. 1118

దినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Friday, 13-8-43 No. 113

భారతశాసనసభ :

రహస్య సమావేశంగురించి శాసనసభలో కోలాహలం

న్యూఢిల్లీ, ఆగస్టు 12:—

యుద్ధవిషయాలను చర్చించటానికై ఏర్పరుపబడిన కేంద్రశాసన సభారహస్య సమావేశానికి గైరు హాజరైన ప్రభుత్వసభ్యుల వైఖరిని విచారించే టందుకై నవాబ్ సిద్దిక్ అలీఖాన్‌గారు రూపొందించిన విరామ తీర్మాన సందర్భంలో, నేటి భారతశాసనసభలో తీవ్ర వాదోపవాదాలు చెలరేగినవి.

అధ్యక్షులు:— నిన్నమధ్యాహ్నం 21 మంది సభ్యులు మాత్రమే హాజరై యుండి రనుకుంటాను. (సభ్యులు:—18 గురు) మామూలు ఆచారం ప్రకారం గంటగూడా వాయించలే దనుకుంటాను. అయితే యిక సభకు వేళకు హాజరుగావలసింది ఒక్క ప్రభుత్వ సభ్యులేనా, హాజరవటం ఇతరసభ్యుల విధి మాత్రముకాదా, ప్రతిపాదకుల భావమేమి?

చాలమంది:—ఎన్నుకోబడిన సభ్యులు హాజరై యున్నారు. 20 మంది సభలో వున్నారు. ప్రభుత్వసభ్యు డొక్కడే సభలో యుండుండెను.

సభలో అధికార కార్యక్రమము ఉన్నపుడు కోరం కూర్చవలసిన విధి అధికార సభ్యులదని ప్రెసిడెంటు పక్షంలుగా రిచ్చి రూలింగు సర్ యామిన్ ఖాన్ గారు ఉల్లేఖించారు.

అధ్యక్షులు:— ప్రభుత్వసభ్యులు, నామినేటెడు సభ్యులు మాత్రమే సభకు క్రమంగా వస్తూ ఉండాలనీ ఇతరులపై ఆ బిధి లేదనీ సభవారు నన్ను నిర్ణయమిమ్మంటారని నేను అనుకొను. నేనల్లాంటి నిర్ణయము ఒకటి ఇస్తే నియోజకవర్గాల వారు తమ ప్రతినిధులకేసి ఇహ చూడ నక్కర లేదని అర్థమౌతుంది. అల్లాంటి నిర్ణయం ఇవ్వటం భావ్యంకాదు.

కొందరు సభ్యులు :—అయితే రహస్య సమావేశానికి ఇంకొకరోజు ఏర్పరిచేమాట ఏమిటి?

సర్ సుల్తాన్ అహ్మద్:—చర్చ జరగాలని సభవారి అభీష్టమైతే సర్వసేనానితో దాన్ని దెలుపుతాను. ఆయనకు తీరుబడి అయితే ఏర్పాట్లు జరిపిస్తాం.

కొందరు సభ్యులు:—ఎప్పుడు ?

సర్ సుల్తాన్:—సర్వసేనానితో సంప్రదించకుండా ఘలానిఅప్పుడని నేనుచెప్పలేను

తప్పెవరిది?

అనేకమంది:—నిన్న మధ్యాహ్నం చర్చ జరపకపోవటం తప్పెవరిది ?

సర్ సుల్తాన్:—తప్పు ప్రభుత్వానిదిమటుకు కాదు. గంటవాయించమని చెప్పనివారిదా తప్పు.

అనేక ధ్వనులు:—కాదు. కాదు. ఆ మాటలు ఉపసంహరించుకోండి. అప్పుడు సభకుఅన్యాయతవహించినవారికిది అమర్యాద.

సర్ యామిన్ ఖాన్:—సభలో తగినంతమంది లేనపుడు కోరం కూర్చటానికి అధ్యక్షులు గంటవాయించమని చెప్పటము విధి అయియున్నదా ?

అధ్యక్షులు:—అది ఆచారముగ నుండినది, గాని విధికాదు. (ప్రతిపక్షుల హర్షధ్వానాలు). అది ఆచారము మాత్రము ఆవుతు. (అధికారసభ్యుల హర్షము)

శ్రీ ఎ. సి. దత్తా (డెప్యూటీ ప్రెసిడెంటు, నిన్న మధ్యాహ్నం సభకు అధ్యక్షతవహించినవారు) ఆ విషయంలో నాకేమీ విచక్షణాధికారం లేదు. అందువల్ల గంట వాయించే ప్రశ్న రానే లేదు. అని ఉద్రేకంతో అన్నారు. (వినండి. వినండి)

అనేకమంది సభ్యులు:—గంట వాయించినా అధికారసభ్యులు అప్పుడు ఉండిపోవాలంటారా? వినిపించదు. లాబీలలోనూ, సభాభవనంలోనూ మాత్రమే వినిపించునుగదా.

ఉపాధ్యక్షులు గంట వాయించమని చెప్పి యుండవలసిన దనీ ఆయన అట్లు చేయలేదనీ ఆయనను సభానాయకుడు అమర్యాద చేశారని ఇస్సాక్ నేట్‌గారు ఆక్షేపణ చెప్పారు. (సభానాయకుడు ఆ మాటలు ఉపసంహరించుకోవాలనే కేకలు.)

సభ్యుల నిర్గమనం

సర్ సుల్తాన్:—సభవారు కోరితే సర్వసేనాని తీరికగా ఉంటే చర్చ సాగుతుంది, అని అన్నాను. నిన్న జరగక పోవటానికి తప్పెవరిదని నన్ను అడిగారు. అది ప్రభుత్వ సభ్యులది కాదనీ, గంట వాయించమని చెప్పక పోవటం వల్లననీ అన్నాను.

శ్రీ నియోగి:—అది చాలు. ఆ మాట అధ్యక్షులకు అమర్యాదే అవుతుంది. మీరు ఆ మాటలు ఉపసంహరించుకోవాలి.

సర్ సుల్తాన్ అహ్మద్‌గారు ఆ మాటల నుపసంహరించుకోక పోవటంవల్ల నియోగిగారు అసమ్మతి సూచకంగా ఒకరిద్దరు సభ్యులతో బయటకు వెళిపోయారు.

నవాబ్ సిద్దికాలీగారి విరామతీర్మానం సర్దార్ మంగళసింగ్‌గారి విరామ తీర్మానం కొట్టివెయ్యబడటంవల్ల సభవారు అధికారేతర తీర్మానాలను చర్చించారు.

మధ్యాహ్నపు ప్రదర్శనం

మధ్యాహ్నం విదేశాంగ భారతీయ శాఖా సభ్యుడు డా॥ ఖరేగారు హాజీ తీర్మానంపై సమాధానం చెప్పటానికి లేచి 'సర్' అన్నాడో లేదో సభలో పెద్దగలభా బయలుదేరింది. ఇందు కొందరు లీగు సభ్యులు, మరికొందరు జాతీయవాదులు ఉన్నారు. ప్రదర్శకులు కోరేది ఏమని అప్పుడు అధ్యక్షతవహించిన దత్తాగారు అడిగారు (సభలో కొందరు:— సభానాయకుడు ఆమాటలను ఉపసంహరించుకొన్నాడా)

డెప్యూటీ ప్రెసిడెంటుపై నిందాగర్భంగా మాట్లాడిన సభానాయకుడు విధిగా ఆమాటలు ఉపసంహరించుకోవాలని డా॥ చెనర్జీగారు కోరారు. (వినండి వినండి)

డా॥ దత్తాగారు తామివిషయంలో చాలా విచిత్రమైనస్థితిలో ఉన్నామన్నారు

సభానాయకుడు సర్ సుల్తాన్ అహ్మద్‌గారు తాము ఉపసంహరించుకో వలసింది ఏమీలేదనీ, ఉపాధ్యక్షులఎడ తన మాటల అగౌరవ వాచకాలు గావనీ అన్నారు.

కొందరు: అది క్షమాపణ అవదు.

మరికొందరు: అది పార్లమెంటరీ సంప్రదాయం. అంటే ఉపసంహరణ అన్నమాటే

అంతటితో డా॥ ఖరేగార్ని మాట్లాడనిచ్చారు.

తరువాత ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు మాట్లాడినప్పుడు నిన్న జరిగిన సంఘటనకు విచారాన్ని తెలిపారు.

డా॥ చెనర్జీ: సభానాయకుడుగూడా ఇందు చేరుతాడా?

సర్ సుల్తాన్: లేదు

ఫిలిపినులకు స్వాతంత్ర్యప్రదానం

మీ స్వాతంత్ర్యసంస్థాపనను కాంగ్రెసు ఆమోదించింది

ఫిలిపిన్ ద్వీపవాసులకు రూజ్వెల్టుఅధ్యక్షునిసందేశం

వాషింగటన, ఆగస్టు 18:— అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులను రూజ్వెల్టుగారు ఫిలిప్పైను దీవుల ప్రజల నుద్దేశించి రేడియోద్వారా ఈ రీతిగా ప్రసంగించిరి. "ఈ దీవులను జపాను ఆక్రమణమునుండి విడిపించిన వెంటనే దేశీయుల ప్రజాప్రభుత్వమును అచ్చట స్థాపనచేయగలము. జపాను సేనను పారద్రోలి ఫిలిప్పైన్సు దేశీయులకు స్వాతంత్ర్య మిప్పించుట, దానిని పరిరక్షించుటకూడా మా బాధ్యతయై యున్నది. ఫిలిప్పైన్సువాసులు ధైర్యము జారవిడవక మిత్రమండలి తమను ఉద్ధరించునని నమ్మియుండవలెను. భగవంతుని యనికి యెంత సత్యమో, ఈ దేశమువారు జపానువారి వల్ల పడుచున్న బాధలు గూడ త్వరలో అంతమొందుననుటయు అంత సత్యము.

వారు జపానువారితో వెనుక ప్రాణములకు తెగించి పోరుసలిపి స్వాతంత్ర్యము బడయుటకు తమఅర్హతను నిరూపించుకొనిరి. ప్రదేశ వైశాల్యంలోను సంపదలోను కాకపోయినను ధైర్య సాహసములలోను జాత్యాన్నత్యమును నిలబెట్టుకొనుటలోను వారి దేశము ప్రపంచములో ఏ యితర దేశములతో నైనను సమానస్థానము వహించగలదని విదితమైనది.

అమెరికాతో సమానస్థానము

శత్రువు బారినుండి బయటపడి మా దేశములో తలదాచుకొనియున్న ఫిలిప్పైన్సు ప్రభుత్వాధ్యక్షులను క్వీజాన్ గారి నిగాని ఉపాధ్యక్షులను ఓస్మీనాగారిని గాని కేవలము ప్రాతిస్నేహితులవలె మాత్రము కాకలను ప్రాతినిధ్యగణించి యుద్ధనిర్వహణము నాతో సమానులుగ ఎంచి యుద్ధనిర్వహణము విషయమున వారితో ఆలోచించి పనిజరుపుచున్నాను. జపాను పతనానంతరం జరుగు మిత్రమండలి సమావేశములలో ఫిలిప్పైన్సు, మా దేశముతోపాటు సమానస్థానము ఆక్రమించగలదు. ఈవిధంగా ఫిలిప్పైన్సు స్వతంత్ర దేశముల కుండవలసిన సంపూర్ణాధికారములు కలిగి కోరిల్లును.

కేవలం వాగ్దానముమాత్రమేగాదు

మావరకు మేము ఫిలిప్పైన్సును సర్వస్వతంత్రములుగల దేశముగ ఇప్పటినుండి పరిగణించుచున్నాము. కనుక నేనిప్పుడు చెప్పిన మాటలు, నిజస్థితియొక్క వర్ణనయేగాని, నుండెప్పుడో స్వాతంత్ర్యము ప్రసాదించుటకై ఇప్పుడు మేము చేయు వాగ్దానములు కావు.

త్వరలో జపానువారినుండి విముక్తి

కాని జపానువారిని వెళ్లగొట్టిన తర్వాతగాని ఫిలిప్పైన్సులో నున్న మీకు స్వాతంత్ర్యానుభవము కలుగదు. ఆ శుభసమయము దూరములేదు. చాలా సమీపగతం. యుద్ధమువల్ల మీ దేశమునకు కలిగిన కష్టనష్టములను మేము సరిచేసెదము. మీ దేశమును స్వతంత్ర దేశంగా ప్రతిష్ఠించుటకు అమెరికా సంయుక్తరాష్ట్రముల పార్లమెంటను కాంగ్రెసుచర్య గైకొనినది.

జపానుఓటమి ప్రారంభమైనది

జపానువారికి ఓటములు ప్రారంభమైనవి. పైరృతిపసిఫికులో సాలమను న్యూగినీప్రాంతమున వారిసేనలకు ఏర్పడినదుస్థితి మీకు తెలియును. ఇది ప్రారంభదశమాత్రమే. పోను పోను జపానుకు సమకూరు అపజయము తీవ్రతరమగును.

జర్మనులు సిసిలీ ఖాళీచేసి పోతున్నారు

లండను, ఆగస్టు 12:—

సిసిలీ ఈశాన్యభాగమగు మెస్సీనానుండి జర్మనుసేనలు ఇటలీకి వెడలిపోవుచున్నవి సిసిలీ ఇటలీ కోస్తాలో చాలా భాగం, జర్మనులు విమాన విధ్వంసక ఫిరంగులను కొల్లలుగా నుంచి. వాటి ప్రాపు మాదుకొని 80 నావలు ఇటలీనుండి సిసిలీకి వచ్చు సిసిలీనుండి జర్మనులను జేరవేయుచున్నవి. వీలైనంతవరకు వారు ఆయుధసామగ్రినూడ తమతో తీసికొనిపోవుచున్నారు. వారు తమ అధికారముక్రింద నున్న ఇటాలియను సైనికులను తప్ప మిగత ఇటాలియను సైనికులను ఈ నావలలో నక్కనిచ్చుటలేదు. జూలై 11 వ తేదీనే జర్మను తిరోగమనము ప్రారంభమయ్యెననియు కడచిన పదిరోజులలో చాలా అధికమయ్యెననియు వాయిటను ప్రత్యేక విలేఖరి చెప్పుచున్నాడు. శత్రువునావ లెక్కి పారిపోవుచున్న సడికనిపెట్టిన మిత్రవిమానము లూరకుండుట లేదు. నావలలో కొన్నిటిని బాంబులువేసి ముంచివేసినవి. నావలతోపాటు చిన్నబోట్ల సముదాయములుకూడ కనిపించగా వాటిపైన గూడ మిత్రవైమానికులు బాంబులు పడవేసిరి. సిసిలీ ఈశాన్యపుకోస్తాలో వివిధ స్థలములనుండి శత్రువు బయలుదేరి ఇటలీలో వివిధ స్థలములను చేరుకొనుచున్నాడు. ఒకేచోటినుండి గుంపుగా బయలుదేరినను ఒకేచోట గుంపుగాపోయి చేరుకొన్నను మిత్రవిమానదాడుల వల్ల విశేషనష్టము కలుగునని అతనిభయము. అందువల్ల విమాన విధ్వంసక ఫిరంగులు రక్షణ లేనిచోట్ల మధ్యగూడ ఆతనినావలు నడవవలసివచ్చుచున్నవి. విమాన విధ్వంసక ఫిరంగులవల్ల భయము లేకపోవుటవల్ల ఇట్టినావలపై మిత్రవైమానికులు సులభముగా విజృంభింపగలుగుచున్నారు.

కబేనియాకు ఉత్తరమున

సిసిలీ తూర్పుకోస్తాలో కబేనియాకు ఉత్తరమున ప్రజోలాజాఫరెనోఎట్నా అను స్థలములు బ్రిటిషు వశమైనట్లు మిత్రమండలి ప్రకటనలోకలదు.

అమెరికనుల సాహసచర్య

ఈతీరమున ఇంకను ఉత్తరమున శత్రుసేనల వెనుకగా నాసోనదిసమీపమున ఆర్లండోఅగ్రమువద్ద అమెరికను సేనలు నావలపైకి వచ్చి దిగిరి. వారు లోపలికి చొచ్చుకొనిపోవుటకు అడ్డమువచ్చు శత్రుబలమును అమెరికను యుద్ధనావల ఫిరంగిగుండ్లు వ్రేల్చి చెదరగొట్టెను.

సిసిలీ లోపలి భాగము

సిసిలీ తూర్పు కోస్తా దగ్గర ఈ తిరిగి నుండిగా ఇంకను లోభాగమున రాండెజ్జో పట్టణము పతనోన్ముఖమైయున్నది. సిసారోనుండియు బ్రాంటినుండియు బ్రిటిషు అమెరికను సేనలు, తీవ్రమగు ప్రతిఘటనమును సరకు గొనకుండ ఈ పట్టణమును సమీపించినవి. సిసారోకు రాండెజ్జోకు మధ్యగా మిత్రసేనలున్నవని చెప్పవచ్చును.

ఎట్నా అడుకత్తెరలో పోకవలె నున్నది

కబేనియాకు 15 మైళ్ల ఉత్తరమునన్నున్న బ్రిటిషుసేనవల్లను సిసిలీలోపలిభాగమున మాలెట్టోకు దక్షిణమునన్నున్న సేనవల్లను ఎట్నాలోగల శత్రుసేన అడుకత్తెరలో పోకవలె ఎలనుడు పడుచున్నది. రాండెజ్జో పతనమయ్యల్లా ఎట్నాపతనమును తప్పనిపరియగును. శత్రుసప్లయినాన ఒక్కటియైనను కడచిన నాలుగురోజులలో సిసిలీకి పోలేదు. సిసిలీలో శత్రుసేనకు సప్లయిలు లేకపోవుటవల్ల ఎట్టి విషమస్థితి ఉదయించునో దీనినిబట్టి ఊహించవచ్చును.

కురైల్ దీవిపై అమెరికా విమానాల దాడి

లక్ష్యాలపై సూటిగా దెబ్బల

వాషింగ్టన్, ఆగస్టు 12:—

ఈవారాళ అమెరికను విమానాలు కురైల్ దీవిపై జపాను విమానాలు బలముగా ప్రతిఘటించినప్పటికిని జయప్రదముగా దాడి సాగించెనని నౌకాశాఖ ప్రకటన దెలుపుచున్నది.

ఆ ప్రకటనలో యిట్లు కలదు. ఉత్తర పెసిఫికు:— సోమవారము నాడు సుమారు ఒక గంటకు 9 అమెరికను లిబరేటరు బాంబర్లు జట్టుకు రైల్‌దీవిలో జపానువారి లక్ష్యాలను బాంబుచేసెను. అనుకొన్న లక్ష్యాలకు బాంబు దెబ్బలు సూటిగా తగిలెను. సుమారు 40 శత్రు పోరాట విమానాలు మనవాటిని అడ్డగించెను. అందు 5 కూల్చబడెను. తతిమ శత్రు విమానాలు బహుశా పాడైయుండును.

రెండు అమెరికను బాంబర్లు కన్పించలేదు.

కురైల్‌దీవులు జపాను ప్రధాన భూభాగమునకును రష్యాకు సమీపమున గల కంచట్కా పెనిన్సులాకును మధ్యగా నున్నవి బలమైన శత్రుసైన్యస్థావరముగా నెంచబడే పరాముషిర్ అను స్థలమును అమెరికను విమానాలు వెనుక జూలై 19 వ తేదీని దాడి గావించినప్పుడు యీ కురైల్ దీవులపైకూడా బాంబులు వేయబడెను. ఇక్కడికి అల్యూషియనులలో నుండే అంబిట్కా అను అమెరికను స్థావరం 800 మైళ్ళ దూరమున నున్నది.

టోకియోలో అక్షరాజ్య సంభాషణలు

టోకియో, ఆగస్టు 12:—

జపాను విదేశాంగమంత్రి మమోరు షిగెమిట్సుగారివాళ జర్మను రాయబారి హెర్ హీన్రాక్ స్టామరు, ఇటలీ రాయబారి, సినార్ మారిమో ఇంటెలీగార్లను కలసికొని టూట్లాడెనని జపాను వార్తాసంఘము దెలుపుచున్నది. త్రికూట రాజ్యాలు ఉమ్మడిగా ఏకీతిని యుద్ధము సాగింపవచ్చుననే సమస్యలను యీ సమావేశము చర్చించెనని నెంచబడుచున్నట్లు పై వార్తాసంఘము దెలిపెను.

నేటుకౌన్సిలు :

ఆహారధాన్యముల సరఫరా: కేంద్రప్రభుత్వ బాధ్యత

న్యూఢిల్లీ, ఆగస్టు 12:—

నేటుకౌన్సిలు సభవారు నేడు ఆహారసమస్యను చర్చించిరి. రాయిబహద్దూర్ లాలా రామశరణ్‌దాస్, యం. యన్. దలాల్, హుసేన్ ఇమాం, సర్ జేవదాసు ప్రభృతులు దేశంలో ఆహార పరిస్థితిని వివరించి, ప్రస్తుతస్థితికి కేంద్ర ప్రభుత్వంయొక్క బాధ్యతను నిరూపించిరి.

ఖార్కావుకు 5 మైళ్లలో రష్యనుసేన

చుగుయేవు స్వాధీనం

మాస్కో, ఆగస్టు 12:—

యూక్రేనులో ఖార్కావుకు 5 మైళ్ల ఆగ్నేయమున గల చుగుయేవు తమ స్వాధీనమునకు వచ్చిన సంగతిని రష్యన్ ప్రకటనే ధృవీకరించెను. ఇచ్చటినుండి రష్యనుసేన ఖార్కావు వంకకు నడచుచున్నది. చుగుయేవు సరిగా డాన్‌సెట్జునదియొక్క పడమటి తీరమువద్ద కలదు. ఖార్కావును కొన్ని నెలల క్రిందట రష్యనులు ఖాళీచేయవలసి వచ్చినపుడు చుగుయేవుకు సమీపమున ఒకస్థలము మాత్రము విడిచిపెట్టలేదు. ఇప్పుడు చుగుయేవును ఇంత త్వరగా వశపరచుకొనుటకు ఆ స్థలము అక్కరకు వచ్చినది.

జర్మనుల తిరుగుదాడులు కాసుకు ప్రయోజనపడలేదు. ఖార్కావు చుట్టుపక్కల సమారు 30 స్థలములను వారు నిలుపుకొనలేకపదలుకొనిరి. వాటిలో టార్కునీ, ఖార్కావుకు పరిగార్ 5 మైళ్ల ఈశాన్యము.

బ్రియాన్స్కువదేశం

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కుకు 80 మైళ్లి దూరమునగల కారాచేవు వంకకు సోవియటుసేన మరి నాలుగుమైళ్లు ముందుకు నడచెను. కారాచేవుకు 8 మైళ్ల ఆగ్నేయమున వెల్యమిరోవాగ్లింకీలోను, 6 మైళ్ళ తూర్పున ఓర్లిన్స్కియాలోను 6 మైళ్ళ ఉత్తరమున పిరిబిలోవాలోను సోవియటు సేనలు విడిసియున్నవి.

క్రామిరికి నైరృతి గానున్న డిమిట్రోవ్స్కీ అర్లస్కీకూడ పట్టుపడెను. ఇచ్చట జర్మను రక్షణలు బలీయముగా నుండుటచేత తీవ్రయుద్ధముజరిగెను. సుమారు రెండువేలకు పైగా జర్మనులు హతులైయుందురు.

ఖార్కావుకు నైరృతిదిక్కునగల పోల్టావా రైల్వేజంక్షనుపైన సోవియటు విమానము బుధవారంరాత్రి అతిదీర్ఘముగా దాడిగావించెను. చాలాచోట్ల ప్రేలుడు మంటలు కనుపించెను. క్రాస్నోగ్రాడు రైల్వేజంక్షను కూడ విపరీతంగా నష్టంకలిగినది.

స్వీడెను రైల్వేలకు జర్మనుల ఉత్తరవు

ప్రతీకార చర్య గావచ్చు

స్టాక్‌హోం, ఆగస్టు 12:—

స్వీడెను నుండి ఇటలీకి యింకమీదట సరకు ఎగుమతి చేయుటకు అనుమతి నొసగబడదని జర్మను అధికారులు స్వీడెను రైల్వేలకు తెలిపారని స్వాన్‌స్కా డాగ్‌బ్లాడెట్ పత్రికకు యీవాళ సమాచారం తెలిసెను. పాత్రెళ్లకుగాని ప్రయాణికులకుగాని యీ ఆంక్ష వర్తించదు. జర్మను లిట్టి ఉత్తరవు గావించుట గూర్చి స్వీడెను అధికారు లెట్టి పేర్కొనలేదనియు అమెరికను ప్రముఖుల మూలంగా సమాచారము తెలియవచ్చెను. రష్యా, చైనాల సహకారమును బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రము లత్యంతావశ్యకముగా భావించుచున్నవనుటకు సందేహములేదు.

జర్మనీ అబద్ధప్రచారము

స్టాలినుకు ఇష్టంలేక పోవుటవల్లనే చర్చిలు రూజ్వెల్టుగార్లను కలసికొనలేదని జర్మను రేడియో అప్పుడే ప్రచారము ప్రారంభించెను. మిత్రదేశములను బలప్రయోగముచే జయించుట సంభవముకాదని గుర్తెరిగిన జర్మనీ, మిత్రభేదతంత్రముచే మిత్రదేశముల మధ్య చీలికలు కల్పింపజూచుచున్నది. బ్రిటను అమెరికాలను రష్యానుండి వేరుచేయయత్నించుచున్నది. కాని రష్యాలో జర్మను సేనలకు మారణహోమము చేయుచు అఖండంగా పురోగమనము సాగించుచున్న స్టాలిను జర్మనుల నక్కజిత్తులకు మోసపోయి వారితో యుద్ధము ఆపివేయునని తలచుట శుద్ధవెఱ్ఱి. చర్చిలు రూజ్వెల్టుగార్లు చేయు చర్చలను పూర్తిగా స్టాలినుకు ఎప్పటికప్పుడు తెలియజేయుచుండగలరు. యుద్ధనిర్ణయములలోను యుద్ధానంతర నిర్ణయములలోను రష్యా సలహాలు అమూల్యములుగా పరిగణింపబడును.

అ. సంయుక్తరాష్ట్రాల్లోనే చర్చిల్ రూజ్వెల్టుల సమావేశం

యుద్ధ విధానాన్ని గురించి స్టాలిను నివేదిక పంపెను

జర్మనీ అసత్యప్రచారం

వాషింగటను, ఆగస్టు 12:—

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు రూజ్వెల్టుగారిని కలసికొనుటకై కనడానుండి అమెరికా సంయుక్తరాష్ట్రములకు దయచేసిరి. నయాగ్రామీదుగా చర్చిలుగారు వచ్చినట్లు తప్పితే అమెరికాసంయుక్తరాష్ట్రములలో వారెచ్చట ఎచ్చటుండిరను సంగతితమదేశపు పత్రికలు ప్రకటించుటకు అమెరికా సంయుక్తరాష్ట్రముల వార్త పరిశీలనాధికారులు అనుమతించలేదు.

చర్చిలు-రూజ్వెల్టు సమావేశము కనడాలో జరుగునని పుట్టినవార్తలు పొల్లయినవి.

స్టాలిను నివేదిక

రష్యా ప్రధాని స్టాలిను ఈ సమావేశంలో పాల్గొనకపోయినను తన అభిప్రాయములను తెలియజేయలేదని భావించరాదు. రష్యాలో ప్రస్తుత యుద్ధస్థితిని వివరించి ఇకముందు మిత్రమండలి సాగించవలసిన యుద్ధకార్యక్రమమును గురించి సలహాయిచ్చుచు స్టాలిను ఒక నివేదికను పంపెననియు ఆ నివేదికను చర్చిలు రూజ్వెల్టుగార్లు పరిశీలించి తమదేశములు సైనికాధికారుల సమావేశములో చర్చకు పెట్టెదరనియు అమెరికను ప్రముఖుల మూలంగా సమాచారము తెలియవచ్చెను. రష్యా, చైనాల సహకారమును బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రము లత్యంతావశ్యకముగా భావించుచున్నవనుటకు సందేహములేదు.

జర్మనీ అబద్ధప్రచారము

స్టాలినుకు ఇష్టంలేక పోవుటవల్లనే చర్చిలు రూజ్వెల్టుగార్లను కలసికొనలేదని జర్మను రేడియో అప్పుడే ప్రచారము ప్రారంభించెను. మిత్రదేశములను బలప్రయోగముచే జయించుట సంభవముకాదని గుర్తెరిగిన జర్మనీ, మిత్రభేదతంత్రముచే మిత్రదేశముల మధ్య చీలికలు కల్పింపజూచుచున్నది. బ్రిటను అమెరికాలను రష్యానుండి వేరుచేయయత్నించుచున్నది. కాని రష్యాలో జర్మను సేనలకు మారణహోమము చేయుచు అఖండంగా పురోగమనము సాగించుచున్న స్టాలిను జర్మనుల నక్కజిత్తులకు మోసపోయి వారితో యుద్ధము ఆపివేయునని తలచుట శుద్ధవెఱ్ఱి. చర్చిలు రూజ్వెల్టుగార్లు చేయు చర్చలను పూర్తిగా స్టాలినుకు ఎప్పటికప్పుడు తెలియజేయుచుండగలరు. యుద్ధనిర్ణయములలోను యుద్ధానంతర నిర్ణయములలోను రష్యా సలహాలు అమూల్యములుగా పరిగణింపబడును.

మేజర్ జనరల్ వుడ్‌గారు చర్చపారంభించుచు, ఆహారసమస్యను సర్వతోముఖముగా సింహావలోకనము గావించిరి. గత ఆరుమాసములలోను ప్రభుత్వవిధానము జయప్రదము కానందుకు కారణములను పరిశీలించి ఆయన యిట్లు చెప్పెను:—

ప్రభుత్వమువారి ఆహారవిధానమెట్టిదిగా నున్నను, ఆవిధానమును అమలుచేయువారు రాష్ట్రములవారు, సంస్థానముల వారునైయున్నారు. ఈ విధానమును అమలు చేయుటకు కేంద్ర ప్రభుత్వమువారికి తగిన యేర్పాట్లులేవు. ఇట్టి యేర్పాటులు చేయబయత్నించుట గూడ వాంఛనీయముకాదు. కేంద్రప్రభుత్వమువారు ప్లానులు వేయుదురు. సమన్వయము చేయుదురు, సహాయము చేయుదురు. అంతియే. రాష్ట్రముల, సంస్థానముల పరిపాలనా సౌష్టవముపై ఈ విధానము యొక్క విజయమాధారపడి యుండును.

ఆహారపదార్థముల రవాణా

ఆహారధాన్యముల ధరలు పెరుగుటచే రయితు తక్కువ సరుకు అమ్మి యెక్కువ ద్రవ్యము సంపాదింపగలుగుచున్నాడు. కనుక యిప్పుడు ముఖ్యమైనది ఆహార పదార్థముల రవాణా. తనకు కావలసినదానికంటే రయితు యెక్కువ అట్టిపెట్టుకొనకుండ చూచుటవసరము. ఈ పని చాల దుర్ఘటమైనది. భారతదేశ ఆహారసమస్యలను పరిష్కరించుటకు జమీందారులు, పెద్ద భూస్వాములు తగువిధమున సహాయము చేయకపోయిరి. పదార్థములను ఒకచోటినుండి మరియొకచోటికి పంపువిషయమై కంట్రోలువిధాన మవలంబించుట అన్నివిధములైన కంట్రోళ్లకు మూలాధారము కనుక జమీందార్లకు, భూస్వాములకు యిందువిషయమై గొప్పబాధ్యతకలదు. ఇకముందైనను వీరు యెక్కువగా తోడ్పడెదరని ఆశించుచున్నాను.

మిగులు రాష్ట్రములయొక్కయు, సంస్థానముల యొక్కయు మిగుళ్లను పంచు బాధ్యత కేంద్రప్రభుత్వమువారిదైయున్నది. ఈరాష్ట్రములకు కేంద్రప్రభుత్వం సప్లయి చేయు సరుకు చాల కొద్దియగుటచే రాష్ట్రముల ముక్తి రాష్ట్రముల పైననే ఆధారపడి యుండును.

కేంద్రప్రభుత్వంవారి ప్రాతివదికప్లాను

జనవరి 26 తేదీన ప్రభుత్వమువారు తమ ప్రాతిపదిక ప్లానును ప్రకటించిరి. రాష్ట్రములును, సంస్థానములును ఈ ప్లానును ఏకగ్రీవముగా నామోదించిరి. ఎంతమిగులును రాష్ట్రములు కేంద్రప్రభుత్వపరము చేయవలెను, లోటు రాష్ట్రముల కెంతపంపవలెను అను విషయమొక్కటే మిగిలియుండెను. ప్లానును అందరు సూత్రప్రాయముగా నంగీకరించిరి గాని పరీక్షాసమయము వచ్చినప్పుడు తమకెంతమిగులున్నదో తెలిపినరాష్ట్రములు చాలాకొద్దిగానుండెను. ఈ పరిస్థితులలో తూర్పుప్రాంతమున స్వేచ్ఛావాణిజ్యము నెలకొల్పబడెను.

స్వేచ్ఛావాణిజ్యమును దేశమంతటికి వర్తింపజేయు విషయమై విచారించుటకు ఢిల్లీలో జూలైమాసమున సభజరిపితిమి స్వేచ్ఛావాణిజ్యము తమ కిష్టములేదనియు, ప్రాతిపదిక ప్లానునే మార్చి అమలుచేయవలెననియు సభవారు స్పష్టముగా తెలిపిరి. వరరములలో, పెద్దపట్టణములలోను రేషనింగు ప్రారంభింపవలెనని గూడ సభవారు సలహా

(4 వ పేజీ చూడుడు)

మీ ప్రయోజనానికి
మీ డబ్బుతో చేయబడిన
మీ స్వంత
కేరళ సబ్బులనే
వాడండి. ఆలాభం మీదే అవుతుంది.
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కాలికట్.
(ప్రభుత్వసంస్థ)

ఇండియాలో చిన్నలకు మామూలుపాలు శ్రేయస్కరంగాదు. వాటివల్ల విరేచనాలు, అతిసారం, టైఫాయిడ్ రావచ్చు.
సన్‌షైన్ 'గ్లాక్సో'తో మీ లిక్కను పోషించి, రక్షించుకోండి. దాని పరిశుద్ధత, పాడ్యాను యుక్తత మారదు. దానిలో బిటమిన్ 'డి' లోపము కలియజేయుటచే కేవలం ఎముకలు లాగే వుండును.
మీ బిడ్డ సౌఖ్యానికి సన్‌షైన్ గ్లాక్సో
మంచి స్టోర్లన్నిట్లోను దొరుకుతుంది.
SUNSHINE Glaxo
యజమానులు దీనిధరను హెచ్చించలేదు
ఇండియాలో అంతటా సరఫరాలు ధారాళంగా వున్నవి.

for QUALITY COFFEE
Consult:-Planters Coffee Propaganda, Guntur and Branches.

ఏలం నోటీసులు

విజయనగరం యెస్టేటు యిలాకా

గజపతినగరం "ఎ" జాబితా పిట్టపల్లి గ్రామం సర్వే నెం 76 రుజూ యు. 50-00 మెట్టసాగుకు పనికివచ్చే భూమిసాగుహక్కు నజరానాకు విజయనగరంకోటలో 1-9-43 తేదిని యేలం వేయబడును. మిగతా భోగట్టా బలయువారు హుజూరు ఆఫీసులోగాని జాబితాఆఫీసులోగాని తెలుసుకొనవచ్చును.

(సం.) కె. ఎన్. అనంతరామన్,
ఎస్టేటు కలెక్టరు.

ఈ దిగువ నుదహరించిన రేవిడి జాబితా గ్రామాదుల బంజర్లు మెట్టసాగు హక్కు నజరానాకు 14-8-43 తేదీని భీమవరం పట్నం గ్రామములో బహిరంగంగా చేలం వేయబడును. కావలయు భోగట్టా శ్రీయెస్టేటు కలెక్టరువారికిగాని, రేవిడిజాబితా అమీను గారికిగాని వ్రాయవలెను.

గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. సెం.
ముచ్చర్ల	18	86—62
క్రిష్ణాపురం	171, 178	110—91
గిడిజాల	1/A	70—08
నోరింట	131, 134	18—85
చోడమెట్టపాలెం	7.24	36—80

(సం.) కె. ఎన్. అనంతరామన్,
ఎం. ఏ., ఐ.సి.ఎస్., యెస్టేటు కలెక్టరు.

విజయనగరం యెస్టేటు యిలాకా

విజయనగరం ఎ, బి జాబితాలు తాలూకు యీదిసువ నోటుకొబడిన గ్రామములలోని బంజర్లు సాగుహక్కు నజరానాకు కోటలో బహిరంగముగా 16-8-43 తేదీని యేలం వేయబడును. వివరములు కావలయువారు హుజూరు రెవెన్యూ ఆఫీసులోగాని జాబితా ఆఫీసులలోగాని భోగట్టా చేయవచ్చును.

1.	పెదురువాడ	సర్వే 124/C	యు. 242.03
2.	పెదపేమలి	,, 266 etc.	,, 16 89
3.	జమ్ముగ్రామం	,, 85/A	,, 69.50
4.	పినతెజిడివాడ	,, 6,34/B etc.	15.62
5.	వెంపడాం	,, 267 etc.	,, 51.59
6.	వల్లూరు	,, 6/1 etc.	,, 27.48
7.	పెదతరిమి	,, 40	,, 3.00
8.	పినతరిమి	,, 91 etc.	,, 8 61
9.	అలుగోలు	,, 348 etc.	,, 13.92

A

(సం.) కె. ఎన్. అనంతరామన్,
ఎస్టేటు కలక్టరు.

జావలెను

తెనాలితాలూకా సంగం జాగర్ల

మూడి గ్రామములో పేంచేసి యుండే శ్రీ సంగమేశ్వరస్వామి వారి దేవస్థానమునకు, ఇంజీనీయరులో కరెస్పాండెన్సు చేయు సమర్థత గల ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసుఅయిన ఒక గుమాస్తా కావలెను. దరఖాస్తులు 20-8-1943 లోగా పరిపాలన కర్తలకు పంపుకోవలెను.

ప్రకటన

ఆంధ్రరాష్ట్ర బండిగుర్రము పోటీపందెములు

ఈ పందెములు తెనాలి మారిసుపేట రైలుగేటు పడమర హద్దు నుంచి నారాకోదూరు మీదుగా గుంటూరు పెట్టి అచ్చట నుంచి నంది పలుగురోడ్డు మీదుగా తిరిగి తెనాలిమునిసిపాలిటీ హద్దువరకు, 31 మైళ్లు ప్రవేశ రుసుము రు 5-0-0 లు. 10-9-43 తేదీలోగా ఈ క్రింది అడ్రసునకు చెల్లించవలెను.

పందెములు 20-9-43 తేదీ ఉదయం 7 గంటలకు జరుపబడును. బహుమతులు 5 తులముల వెండికోడా, రెండవ బహుమతి 20 తులముల వెండి వస్తువు. వివరములకు ఈ క్రింది అడ్రసునకు వ్రాసిన బడయగలరు.

కన్నెగంటి విశ్వనాథం చౌదరి, ప్రొప్రయిటర్, మోడరన్ కాఫీ కాఫీ హోటల్, మార్కెటుపేట, తెనాలి.

ఇందుమూలముగా తెలియజేయున

దేమనగా 1943-44 పంటకు ఆదవాని మునిసిపల్ హైస్కూలుకు కావలసిన పుస్తకాలు లేక మలబారు తేకుసామానులు అనగా లెంచీలు, కుర్చీలు వగైరా తయారుజేసి సప్లయి చేయుటకు 25-8-43 తేదివరకు ఉదయము 11 గంటలు, సాయంకాలం 3 గంటల మధ్య సీలు వేయబడిన టెండర్లను ఆదవాని మునిసిపల్ కమీషనరుగారు లేక వారు లేనప్పుడు మేనేజరుగారివలన తీసుకోబడును.

ఇతర వివరములు మునిసిపల్ ఇంజినీయరుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును లేక రు. 3/- రుసుము చెల్లించి దరఖాస్తు ద్వారా తెప్పించుకోవచ్చును.

అదవాని మునిసిపల్ ఆఫీసు, 8-8-43 | మహమ్మద్ మెహిదిహుసాన్, కమీషనరు.

గుంటూరు వంశాంగం

స్వభానుసం॥ శ్రావణ శు॥ త్రయోదశి 1943 సం॥ ఆగస్టు 14 శనివారం

శ్రీ త్ర ఉ 7-34 చతు తె 5-9 ఉ పా రా 7-26 భద్రం రా 11-9 ల 12-38 కు.

శు॥ పూర్ణిమ ఆగస్టు 15 ఆదివారం

ఆ॥ పూ రా 2-29 శ్రవ సా 4-43 భద్రం రా 9-39 ల 10-58 కు. చంద్రగ్రహణం.

ఆంధ్రపత్రిక

స్వభానుసం॥ శ్రావణ శు॥ ద్వాదశి శుక్రవారము

చర్చిలు—రూజ్వెల్టు సంప్రదింపులు

రూజ్వెల్టు - చర్చిలు సమావేశమును గురించియు, వారు చర్చించబోవు విషయములనుగురించియు, శత సహస్ర సంఖ్యాకములగు పదంతులతో దిక్కులు నిండిపోవుచున్నవి. గత నాలుగైదువారములలో, సంభవించిన యుద్ధసంఘటనల వలన, సంగ్రామ పరిస్థితులలో దిపుడేర్పడిన విప్లవకర మగు మార్పుల గాంచినచో, నిం దాశ్చర్య మెద్దియు లేదు. ఇటలీయందు వేరు నాటుకొనిపోయెనని తలంపబడిన ఫాసిజమును, దానికి ప్రాణప్రతిష్ఠాపకు డగు ముసోలినీయును గూడ ఇటలీయందే నామరూపములు గాని నిలువ నీడ గాని లేకుండ నిర్మూలమయ్యెను. బడాగ్లియో సేనాని నాయకత్వమున, ఇటలీ యుద్ధమున నిలచి యున్నట్లు ఇంకను కనుపించుచున్ననూ, అది ఇటాలియను 'బురఖా'ను తగిలించుకొనియున్న జర్మను నాజీ యంత్రమే గాని, నిజముగ ఇటాలియను ప్రజలు గారు. ఇటలీ పతనము నాజీ యుద్ధయంత్రమును గూడ కదిల్చివేసినది. ఇటలీ రక్షణకారకును, ఇంతవరకును ఇటాలియను సేనలచే రక్షింపబడుచున్న ఆక్రమిత దేశముల కాపాడుకొనుటకును జర్మనీ తన మూలబలము నుండియు, రష్యను రంగములనుండియు కదల్చవలసి వచ్చెను.

ఈయదనును కనిపెట్టి సోవియటు సేనలు, ఒక్క మారుగా నాజీ పంక్తులపై విజృంభించినవి. దాని ఫలితముగనే, ఇంతవరకును రష్యాయందు నాజీసేనలకు ఆయువు పట్టుగనున్న ఓరెలును గోల్పోయిరి స్మాలెన్స్కు, బ్రియాన్స్కు, ఖార్కోవు నగరముల గుండ నాజీలు నిర్మించుకొనిన రెండవ రక్షణ ప్రాకారము గూడ, సోవియటు వజ్రాఘాతములచే, శిథిలమై కూలిపోవుచున్నది. అన్ని దిక్కులయందును, ఇంచుమించు ఐరోపాఖండపు యెల్లలతో సమాన వ్యాప్తమగు బ్రహ్మాండమగు నీ యుద్ధరంగము లన్నిటిని రక్షించుకొనవలసిన భారమంతయు ఒక్క జర్మనీ పైబడినది. నాజీ యుద్ధయంత్ర మెంత బలవత్తరమైనను, ఇంతటి భారమును నిర్వహించుకొనగలుగుట దుస్సాధ్యము. ఈ తరుణము నుపయోగించుకొని, సరిగ దెబ్బదీసి నచో, జర్మను గూడ కొలది నెలలలోనే లొంగిపోవు నని చర్చిలు ప్రధాని విశ్వాసము.

ఇట్టి, సత్వర విజయ సాధన కవసర మగు వ్యూహమును నిర్ణయించుకొనుటకే చర్చిలు, ఇదివరకనుకొనిన దానికంటె ముందుగ, తిరిగి రూజ్వెల్టును కలుసుకొనవలసి వచ్చినది. ఇదివరకు నిర్ణయించుకొనిన విధానము ప్రకారమైనచో, మిత్రసేనలు ఇటలీపై దండయాత్ర సాగించి, ఆక్రమించుకొనవలసినది. కాని, ఇటలీని పడగొట్టుటకు సైనిక బలమును గాక, రాజతంత్రమునెక్కువ వినియోగింపవలె నని చర్చిలిపుడు దలంచుచున్నటు న్నది. ఇటలీ ఆక్రమణకు పయోగింపదగు బలమును, సరాసరి జర్మనీపైననే దెబ్బదీయుటకుపయోగింపవలె ననియే ఆతని అభిప్రాయము. దీనివలన జర్మనీ, రష్యారంగములలోకంటె ముందుగ, కొత్తగ ప్రారంభింపబడు పశ్చిమ రంగములయందు పరాజయము నంగీకరింపవలసి యుండు ననియు, అందువలన అచిరకాలములోనే, జర్మనీకి సంధి షరతులు విధింపగల అవకాశము, ఆంగ్లో - అమెరికను సేనానులకు లభించు ననియు చర్చిలు నమ్మకము.

ఆంగ్లో-అమెరికను సైనికాధికారు లీసమావేశమున నిర్ణయించు వ్యూహమును ఇదమిద్ధమని దెల్పుట కష్టము. కాని వారెట్టి వ్యూహమును నిర్ణయించినను రష్యా చైనాల సహకారము లేనిది విజయము దుస్సాధ్యము. అయినను ఈ సంప్రదింపులకు స్టాలిన్ గాని, సోవియటు ప్రతినిధిగాని హాజరుగాకుండుట విచిత్రముగ కనుపింపకమానదు. ఈసమావేశము సందర్భము ననచటికి వచ్చి రష్యను, సోవియటు వార్తా సంఘ విలేఖరియొక్కడేనట. చర్చిలు - రూజ్వెల్టులకు ఇంతవరకును జరిగిన అయిదు సమావేశములకును గూడ రష్యా నుండి గాని, చైనా నుండి గాని, ప్రభుత్వనాయకు లెవ్వరును హాజరుగాలేదు. అక్షరాజ్యము లీ విషయము నుదహరించి, మిత్రరాజ్యములయందు నిజముగ నేకీభావము లేదనియు, ఆంగ్లో - అమెరికను ప్రభుత్వములే ఈ నాటకము నంతను, జరిపించుచున్నవనియు, రష్యా చైనాలను చిన్న చూపు జూచుచు తోసివేయుచున్నవనియు ప్రచారమొనర్పవచ్చును. సంగ్రామానంతర ప్రపంచ పునర్నిర్మాణమున గూడ ఆంగ్లో - అమెరికను ప్రభుత్వములే నాయకత్వము వహించి, ప్రపంచమున తమ ఆధిపత్యము నెలకొల్పుకొనెదరని గూడ వారారోపింపవచ్చును. రష్యా చైనాలయందును, ఇతర మిత్రరాజ్యముల యందును గూడ ఇట్టి అభిప్రాయము ప్రజలలో నిరుత్సాహము గల్గించునుటకు సందియము లేదు. అట్టి ప్రచారమునకు మిత్రనాయకులవకాశ మొసగుట శోచనీయము.

బాన్‌పై మిత్రవిమాన దాడి

కృత్రిమ తైలకర్మాగారంమీద బాంబులు

లండను, ఆగస్టు 12:—

గాలిలోట అమెరికనువిమానాలు నేడు గెల్సెన్‌కిర్చెనులో కృత్రిమతైల కర్మాగారమును బాన్‌పట్టణములో పారిశ్రామికలక్ష్యాలను బాంబుచేసెనని అధికారరీత్యా ప్రకటింపబడెను.

అమెరికను విమానాలు పశ్చిమ జర్మనీపైకి దాడిసలిపి ముఖ్యముగా బాన్‌మీద దెబ్బ తీసినవని జర్మను ఓవర్సీస్ రేడియో చెప్పెను. ఆవిమానాలు ఫ్రెంచిగోస్తా చేరకమునుపే తమవిమానాలు వాటిని అటకాయించి అమెరికను విమానాలకు అపారనష్టం కలిగించినట్లు ఆరేడియో దెలిపెను.

1944 సం॥లో అమెరికాయందు నావల ఉత్పత్తి

వాషింగటన్, ఆగస్టు 12:—

1944 సంవత్సరంలో అమెరికాయందు 2 కోట్ల టన్నుల వర్తక నావలు కట్టుటకు నిశ్చయింపబడి యున్నదని అమెరికా నౌకా ప్రకటన దెలుపుచున్నది.

భారత శాసనసభ

ప్రభుత్వకరెన్సీ విధానం

హాజీయాత్ర తీర్మానం వీగిపోయెను

న్యూఢిల్లీ, ఆగస్టు 12:—

ప్రభుత్వంవారు బ్యాంకువడ్డీలు రేటు నిలబెట్టడానికి పాటుపడేదానికన్న, ధరల నిలకడకు కృషిచెయ్యవలెననీ, కరెన్సీవిధానాన్ని మార్చుకోవలెననీ సర్ జియా ఉద్దీన్ గారు కేంద్రశాసనసభలో నేడొకతీర్మానం తెచ్చారు.

ధరల నిలుకడ కావాలి

ప్రతిపాదకులు తీర్మానంపై మాట్లాడుతూ, వెండి, బట్టలు, గోధుమలు, ధాన్యం ధర నిలబాటుచేస్తే మిగిలినవన్నీ వాటంతట అవే దారికి వస్తాయనీ, యుద్ధానికి పూర్వం వున్న రేట్లకు 50% హెచ్చుగా రేటుపెడితే సహేతుకమనీ, అల్లాప్రభుత్వం ధరలు నిర్ణయించాలనీ, రూపాయి విలువ సగానికి పగం తగ్గింది. కాబట్టి ప్రభుత్వసభ్యుల జీతాలుగూడా రెట్టింపు చెయ్యాలనీ చెప్పారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి చూస్తే బ్యాంకు వడ్డీ రేటుకు ధరల నిలుకడకూ ఎక్కడా సంబంధం లేదన్నారు. గవర్నమెంటులోన్లు అంటే విరివిగా డబ్బురావటం లేదు. అల్లాంటి సందర్భంలో కరెన్సీని పెంచటమే గాక ఏ ఏ విధాల డబ్బు లేవటానికి ఆర్థిక సభ్యులు కృషిచేస్తున్నారో తెలపాలి. భారతదేశంలోని బ్రిటిషు నిపాసుల ఆస్తులను కొనటం లాభకరమనీ ఈ విషయమై ఆర్థికసభ్యుడు ఆలోచిస్తున్నాడా అనీ ఆచారిగారడిగారు.

ఆర్థికసభ్యుని సమాధానం

చర్చకు ఆర్థికసభ్యుడు ఇల్లా సమాధానం చెప్పాడు:—

చలామణి కంట్రోలు సందర్భంలో మే వరకు ఒక్కొక్కసారి పరిస్థితులు చేతులు దాటాయా అనిపించేట్లుండినవి. కాని ఇప్పుడు నిస్పృహకు ఎంతమాత్రం అవసరం లేదు. పరిస్థితులను చేతులోకి తేవచ్చునని ప్రభుత్వం నమ్ముతున్నారు.

భయపడవనిలేదు

యుద్ధకాలంలో కరెన్సీ, బ్యాంకుడిపాజిట్లు హెచ్చినా అంతమాత్రానే ధరల ప్రమాణం మారదు. కరెన్సీ హెచ్చించుదామని ధరలు హెచ్చించలేదు. ఇందుకు ప్రజాసహకారం ఉంటే తేలిగ్గా ధరల నిలకడ సాధించవచ్చు. ఇందుకు తీవ్రమైన చర్య తీసుకోవలసి ఉన్నమాట వాస్తవం. ప్రభుత్వ ఋణాలసందర్భంలో కావలసినంత డబ్బువచ్చింది. దీన్ని మాన్తే అదివరకు సరుకుమీద ఉండే మోజుల్లో డబ్బుమీదకు మారిందని ఋజువైంది. భారతదేశమంతటి విశాల భూఖండంలో 750 కోట్ల కరెన్సీ ఉన్నదన్నా వెయ్యికోట్లు ఉందన్నా భయపడదగినవి పనిలేదు. భారతదేశ జనాభాను, ఇతర పరిస్థితులను పరిశీలిస్తే ఆ సంఖ్యను చూసి భీతిచెందనక్కర లేదు. అయితే జాగ్రత్తమటుకు అవసరం.

బట్టల కంట్రోలు

బట్టల కంట్రోలు జయప్రదంగా సాగుతుందని ఆర్థికసభ్యులు ఆశించారు.

డా॥ జెనర్జీ:— అది జయప్రదం గాకపోతే మాత్రం ఏం?

విఫలమైతే పరిస్థితిని ప్రభుత్వం ఎదుర్కొవలసి వస్తుంది గాని విఫలమౌతుందంటే తాము నమ్మమని ఆర్థికసభ్యులన్నారు.

దేశానికి తాము చెయ్యవలసిన విధినీ వర్తకులు ప్రజలకు తక్కువధరకు బట్టలనివ్వాలని తెలుసుకున్నారు. ఆహారపదార్థాల సందర్భంలోకూడా కంట్రోలు అవసరం. పంచదార కంట్రోలుకు మొదట ఆటంకాలుండినా ఇప్పుడు బాగా సాగుతోంది. అధికధరలనుండి తగ్గించటం సాధ్యంకాకపోయినా, నేను చెప్పినట్లు ప్రభుత్వం గట్టిగా సంకల్పించుకోవటం, ప్రజల అత్యంత సహకారం అవసరం. ఇందుకు అన్నిపార్టీలవారు తోడ్పడవచ్చు.

అంతటితో చర్చ రేపటికి వాయిదా పడింది.

హాజీతీర్మానం వీగిపోయింది

వెనుకటి సంవత్సరాలలోవలెనే ఈ సంవత్సరంకూడా భారతముస్లిములు హాజీయాత్రకు వెళ్లేందుకు ప్రభుత్వంవారు తగిన యేర్పాటులను చెయ్యవలెను. స్టీమరులను యేదో ఒక కంపెనీవారు మాత్రమే గుత్తగొనగూడదు. అసే తీర్మానమును భారతశాసనసభ్యులలో ఉపపాదిస్తూ సిద్దిక అలీఖానుగారీలాగు చెప్పారు.

ఈ యుద్ధం ప్రారంభమైన తరువాత మొదటి హాజీయాత్రలోనూ ఇండియానుంచి ముస్లిములు హాజీయాత్రకు వెళ్లడానికి ప్రభుత్వంవారు స్టీమరులను సమకూర్చారు. ఆమూడేళ్లలోను యుద్ధంలో మిత్రమండలికి నష్టపరం పరలు కలుగుకూడున్నా కూడా హాజీయాత్రకు ప్రభుత్వంవారాటంకమును కలిగించలేదు. ఇప్పుడు మిత్రమండలికి అన్నిరంగాలలోను అఖండవిజయాలు కలుగుతున్నాయి. అట్టి స్థితిలో యీ సంవత్సరం ఇండియాలోని ముస్లిములు హాజీయాత్రకు వెళ్లగూడదని ప్రభుత్వంవారు నిర్ణయించడం మిక్కిలి అనుచితము. వీరు సరిగా ఆలోచించియుండలేదు. యుద్ధం పూర్తిగా ముగిసేవరకు ప్రమాదం వుండనేవుంటుంది. కాని ఇపుడు మిత్రమండలికి విజయాలు కలుగుతున్నాయి గనుక ప్రమాదం చాలా తక్కువగానే వుంటుంది. అరువు కవులు సప్లయిలు యిపుడు అపరిమితంగా లభిస్తున్నాయి గనుక వీటిలోనుంచి సముద్రమార్గానికి స్టీమరులు, రోడ్డుదారికి మోటారు బస్సులు మొదలైనవాటిని కూడా యేర్పాటుచేయడానికి కవకాశం వున్నది. ఈ తీర్మానంమీద యీ సభలో చర్చ జరగడం నిమిత్తం నిర్ణయించబడిన తేదీకి ముందురోజునసే మిక్కిలి అవ్యవధిగా ప్రభుత్వంవారీ విషయమును యీ సభవారికి తెలియజేశారు. ఇందువల్ల ప్రభుత్వంవారు యీ సభవారిని చాలా అగౌరవపరిచారు. ఇండియాలో వున్న 10 కోట్లమంది ముస్లిములున్నూ కూడా యీ తీర్మానమునకు అనుకూలురుగానే వున్నారు.

సయ్యదు గులాంభికునయిరంగు, ఖాన బహాదరు పిరాచా, సర్ ఏ. హెచ్. ఘజనవీ, మౌలానా జాఫరాలీ, కజిమి, సయ్యద్ మూర్తిజా సాహెబు కైలాస బెహోరీలాల్ గార్లు యీ తీర్మానమును బలపరిచారు. ఈ తీర్మానంమీద అసెంబ్లీసభ్యులు తమ అభిప్రాయమును వెల్లడించేవరకున్న వేచియుండ కుండా ఇండియాప్రభుత్వంవారు తొందరపడి తమనిర్ణయమును ప్రకటించినందులకు వీరందరున్నూ ప్రభుత్వం వారిని తీవ్రంగా విమర్శించారు.

సిక్కులపక్షమున సర్దారు మంగళసింగు గారున్నూ, హిందువులపక్షమున డా॥ జెనర్జీ గారున్నూ కూడా యీ తీర్మానమును బలపరిచారు. సర్ రజా అలీగారుకూడా దీనిని బలపరచినప్పిమ్మట ప్రభుత్వపక్షమున డా॥ ఖరే, సర్ ఫిరోజుఖానునూనుగార్లు జవాబు చెప్పారు.

అన్ని మతములను కూడా హిందువులు గౌరవించవలెనని హిందూమత ధర్మములు తెలుపుకున్నాయనిన్నీ, తాను హిందువుడ గనుక తనకు యిస్లాంమతమంటపట్ల అధికమైన గౌరవం వుందనిన్నీ బోర్డీను సభ్యుడు డాక్టరు ఖరేగారు చెప్పారు. ఈ సంవత్సరం హాజీయాత్రికులకు ప్రయాణ సౌకర్యములను కలిగించగలిగితే తన కత్యధికమైన సంతోషం కలిగివుండును. ప్రభుత్వంవారు ప్రజాభిప్రాయమును తృణీకరిస్తున్నారన్నింద నిరాధారమైనది. జపానువారు 1941 లో యీ యుద్ధంలో చేరారు. అప్పటినుంచిన్నీ హాజీయాత్రికులను తీసుకొనివెళ్లే స్టీమరులు వెళ్లవలసిన సముద్రమార్గం అపాయాలు మిక్కిలి అధికమయినాయి. నిరుటికంటె కూడా యీ సంవత్సరం అపాయాలు మిక్కిలి అధికమయినాయని దీనితో సంబంధంగల శాఖవారు తెలియజేశారు. ఈ ప్రయాణికుల స్టీమరులకు కావలిగా యుద్ధనౌకలను కూడా పంపేయెడల ప్రయాణికులు చాలా కఠినములైన నియమాలకు బద్ధులుకావలసి వుంటుంది. ప్రయాణికులవాటికి బద్ధులు కాజాలరు, అని ఖరేగారు చెప్పారు.

తరువాత దేశరక్షణశాఖ సభ్యుడు సర్ సిరోజ్ ఖానునూనుగారు యీలాగు సలహా చెప్పారు.

"ఈలాగు ప్రభుత్వంవారు నిర్ణయించడం శ్రీ ఖరేగారితోపాటు దానుకూడ బాధ్యతను పూర్తిగా పంచుకుంటున్నానని నూనుగారన్నారు. ప్రయాణికులకు అపాయం కలగకుండా వుండడము గురించి, ముస్లిములు ముఖ్యంగా ఆలోచించవలెను. రాజప్రతినిధి కార్యసంఘసభ్యులందరున్నూ యేకగ్రీవంగానే మీలాగు నిర్ణయించారు. ఇది యీ 1943 వ సంవత్సరానికి మాత్రమే వర్తిస్తుంది. గనుక యీ సంవత్సరం హాజీయాత్రను పరించి యీ సభవారు పట్టుపట్టగూడదు. ఈ సంవత్సరాంతంలోగా యుద్ధంలో మిత్రమండలికి అనుకూలమైన ఫలితం కలిగేయెడల అది కలిగిన వెంటనే దీనినిగురించి మళ్లీ ఆలోచించవలెననే మొదటప్రభుత్వంవారిని కోరుతానన్నీ యీ సభలో యితరులు తొలవారందరున్నూ ముస్లిముల నమ్మకాలు విషయంలో అత్యధికమైన గౌరవమును చూపినందుకు తాను కృతజ్ఞుడననిన్నీ నూనుగారు చెప్పారు.

నూనుగారు తెలిపిన కారణాలు సంతృప్తికరంగా వుండలేదు ఈసంవత్సరం హాజీయాత్రకు అనుమతినియ్యగూడదని దొరతనంవారు నిర్ధారణ చేసిన సమ్మటనే యీనెల 10 వ తేదీని ముస్లిము నాయకులసభను వారు జరిపినట్లు వారిప్రకటనవల్లనే స్పష్టమవుతున్నది గనక ముస్లిము నాయకులసభను జరపడం పట్టి కపటనాటకమే. హాజీయాత్రకు వెళ్లగోరేవారికి ప్రయాణానికి తగినయేర్పాటులను చేయడానికిప్పుడు కూడా అవకాశంవుంది అని నవాబుజాదా లీకతు అలీగారన్నారు.

ఈ తీర్మానమును బలపరచిన హిందు సిక్కుసభ్యులకు నవాబు సిద్దికఅలీగారు కృతజ్ఞతను తెలిపారు. డాక్టరు ఖరేగారి జవాబు సంతృప్తికరంగాలేదని వీరన్నారు.

నవాబుగారి తీర్మానం మీద వోట్లు పుచ్చుకోడానికి, అనుకూలంగా 28 మందిన్నీ, ప్రతికూలంగా 32 మందిన్నీ వోటుచేశారు. అందువల్ల నవాబుగారితీర్మానం వీగిపోయింది

సరకుదాచినవారిపై కఠినచర్యలు

మద్రాసు గవర్నరుగారి హెచ్చరిక

కూనూరు, ఆగస్టు 12:—

మదరాసు గవర్నరు సర్ ఆర్థరుహోప్ గారు యునైటెడు ప్లాంటర్సు అసోసియేషను 57 వ వార్షికసభయం దుపన్యసించుచు, రాష్ట్రంలో ఆహారసమస్యగూర్చి చర్చించిరి.

ఎవరిబాధ్యత వారు నిర్వహిస్తే ఆహార సమస్య చక్కగా పరిష్కారమయ్యేది. కాని ప్రత్యేక వ్యక్తులు, వర్తకులు భూస్వాములేకాక, సంస్థానాలు గూడ స్వార్థపరత్వంతో ప్రవర్తించుచున్నారు. పంట యెక్కువగా వుండే సంస్థానాలుగూడ ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయించిన విధానం ప్రకారం శమ ఒడంబడిక షరతులను అమలుజరుపుట లేదు. ఇండియాలో వివిధప్రాంతాలనుండి వివిధధాన్యాలు మన రాష్ట్రానికి వాగ్దానం చేయబడినవి. కాని అందులో బహు కొద్దిగా మాత్రం మనకు వచ్చిచేరింది. అంతా వస్తేగాని యితరులకు మనం సహాయంచేయలేము. బర్మా జపానువారి వశమయి మనకు బియ్యము దిగుమతి నిలచిపోవుట చేతను, యిదివరకు తిరువాంకూరు, కొచిను సంస్థానాలకు సప్లయి చేసియుండుటచేతను యీ రాష్ట్రానికి సరకు తగ్గిపోయింది. మనకు ఉత్తర హిందూస్థానమునుండి రావలసిన సరకు రాలేదు.

సరకుదాచినవారిపై చర్య గైకొనబడును

"కొందరు సరకు దాచేస్తున్నారు. పైరాష్ట్రాలలోను సంస్థానాలలోను గూడ యిట్టివని జరుగుచుండుటచేతనే మన రాష్ట్రానికి రావలసిన సరకురాలేదనుకుంటాను. దాచబడిన సరకు పైకితీయించుట మన రాష్ట్రంలో ఎంతకష్టంగా నుందో అచట వారికి అంతకష్టంగా నుండియుండును.

"కాని ఆహారపుపంటలు ఎక్కడనున్నా ప్రభుత్వంవారు బయటకు తీయించుటకు నిశ్చయించినారు. కొందరు పెద్దవర్తకులను ధనికులను చూసీచూడనట్లు ప్రభుత్వంవారు ఊరుకొంటున్నారని కొందరంటున్నారు. మాకు ఎవరిపైని దాక్షిణ్యంలేదు. ధాన్యం ఎక్కడ దాచబడిందో తెలియుట కష్టంగా నుంది. దాచినవారికి శిక్షలు అధికంచేయబడినవి. కనుక దాచినసరకు తీయించుటకు ప్రయత్నించలేదనుట తప్పు.

ఆహారసమస్య అన్నిరాష్ట్రాల ప్రభుత్వాలకు సంబంధించినది. ఒక్కప్రభుత్వం పక్కరించవలసిందికాదు. ఇండియాప్రభుత్వంవారు స్వేచ్ఛావ్యాపారం సూచించగా మా ప్రభుత్వం అడ్డుచెప్పెను. ఎందుచేత, స్వేచ్ఛావాణిజ్యమున్నచో ఉత్తరసర్కారులందలి ధాన్యం ఎక్కువధరకు బెంగాలు కొనివేయును.

ఎసుమతికి తగినంతసరకున్నచో ఎరువులు తిరువాంకూరు కొచినులకు కొంత పంపబడునని.

యుద్ధంగూర్చి విమర్శ

యుద్ధంగూర్చి గవర్నరుగారు ప్రసంగించుచు, ఇటలీవలెనే జపానుగూడ త్వరలోనే పడిపోగలదని చెప్పిరి. యుద్ధం యీ సంవత్సరాంతంలోగా ముగియునని తనకు తోచదనియు, విజయం చూపుమేరకు వచ్చిందనియు ప్రతివారు అందుకు తోడ్పడవలెననియు చెప్పిరి.

అజ్మీర్ మెర్వారాలో వరదలు

నష్టము విషయమై భారతఎసెంబ్లీలో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 12:—

నేడు భారతఎసెంబ్లీలో నొక ప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు హోం మెంబరు అజ్మీరు మెర్వారాలో వరదల విషయమై యిటు చెప్పెను:—

ఈ వరదలలో 3 వేలమంది మరణించిరని అంచనా వేయబడినది. చాలా లక్షలఆస్తి నష్టమయ్యెను. వరదలు 160 మైళ్ల మేరలో సంభవించెను. ఆ ప్రాంతములలో పైర్లు నాశనమయ్యెను. చెఱువుల గండిపడెను. పశువులు కొట్టుకొనిపోయెను. వ్యవసాయ పనులకు ఆటంకము కలిగెను. ఎన్నిపశువులు చచ్చిపోయెనో తెలియలేదు.

నష్టపడినవారికి ఆహారము, బట్టలు, దీపములు సప్లయి చేసిరి. నష్టపడినవారికి సహాయము చేయుటకు అధికారులు నియమింపబడిరి. కేంద్ర సహాయ సంఘముగూడ స్థాపింపబడినది. వెంటనే సహాయముచేయుటకు ఇండియాప్రభుత్వమువారు లక్షరూపాయి లిచ్చిరి. స్థానికమనవనుండి వివరములు తెలియగానే యింకా యెంత సహాయము చేయవలెనో నిర్ణయింతురు. నష్టపడినవారికి అన్నివిధముల సహాయముచేయుటకు ప్రభుత్వము వారు కృతనిశ్చయులై యున్నారు.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 13:—

నేడు అందిన మొత్తములు

పెండ్యాల రామబ్రహ్మం గారు పిఠాపురం	రు. 1-0-0
సుగల్లు యెర్రప్ప అండ్ బ్రదర్సు గుంటకల్లు.	రు. 2-0-0
టి. పి. భాస్కరాచార్యులుగారు వనూర్లు తిరుపతి.	రు. 9-0-0
బి. హెచ్. మృత్యుంజయరావు (నందిగామ) వసూర్లు	రు. 10-0-0
లోగడ వచ్చిన మొత్తం	రు. 4,759-1-3
మొత్తం	రు. 4,781-1-3

ఉద్యోగుల మార్పులు

మదరాసు, ఆగస్టు 12:—

ఎస్. కృష్ణస్వామిగారు తూర్పుగోదావరి డిప్టీకలక్టరు రాజమండ్రిలో గ్రేయిను పర్చేజింగు ఆఫీసరుగను, అక్కడున్న పి. ఎతిరాజులుగారు తూ. గోదావరి డిప్టీకలక్టరుగాను మార్చబడిరి.

డా॥ కె. గోపాలమీనన్‌గారు, కడప జిల్లా సర్జనుగను, అక్కడున్న సి. ఎస్. సూర్యనారాయణశర్మగారు, విశాఖపట్నం జిల్లా సర్జనుగను మార్చబడిరి.

సంపాదకుల స్థాయిసంఘం

కలకత్తాలో మార్నింగు న్యూసు అను పత్రిక సంపాదకులకు ఎ. అడ్. సిద్దికిగారిని భారత వార్తా పత్రికల సంపాదకసభ స్థాయి సంఘ సభ్యులుగ, అధ్యక్షులగు కె. శ్రీనివాసనుగారు నియమించిరి.

మదరాసు విశ్వవిద్యాలయం

రాబోవు సోమవారం 16 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు యూనివర్సిటీ భవనమందును ఆ నాటి దినపత్రికలలోను యీ క్రింది పరీక్షల ఫలితాలు ప్రకటింపబడును. (1) ఆర్థికశాస్త్ర పరీక్ష (2) జర్మను భాష పరీక్ష (3) రాజకీయ శాస్త్రపరీక్ష (4) స్టాటిస్టిక్సు పరీక్ష.

రాకపోకలు

పల్లికుసర్వీసు కమీషను సభ్యులు డి. బ. టి. అనంతాచారి, ఖా॥ బ॥ జవాద్ హుసేను గార్లు నిన్న రాత్రి సామర్లకోటకు, ఆర్. డి. కే. మెహార్డ్రుగారు బెజ్వాడకు వెళ్లిరి.

జావలెను

గూటాల ఎస్టేటులో, తాణాదార్లుగా పనిచేయుటకు రెవెన్యూ పనియందు సమర్థత గలవారు, కావలయును. దరఖాస్తు దార్లు ది 25-8-43 తేదీలోపుగా స్వయంగా ఆలమూరు మకాంలో హాజరు కావలెను.

Zamindar, of Gutala etc. Estates,
తూర్పుగోదావరిజిల్లా, ఆలమూరు.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకవేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూ॥గో॥

గొంతున

ఉచిత సలహా:—

పండిత ఇ. ఎస్. గోవన్

నాడీపరీక్ష నిపుణులు

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.

రాజమండ్రిలో 2 రోజులు: ఆగస్టు 15, 16 తేదీలలో
మునిసిపల్ రాధారి బంగాళాయందు, గోదావరి రైల్వేస్టేషను దగ్గఱ.
ఏలూరులో 2 రోజులు: ఆగస్టు 17, 18 తేదీలలో
మునిసిపల్ రాధారి బంగాళాయందు
బెజవాడలో 2 రోజులు: ఆగస్టు 19, 20 తేదీలలో
మునిసిపల్ రాధారి బంగాళాయందు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,
ఎగ్మూరు, — మదరాసు.



CARR'S TABLE WATER BISCUITS

కరకరలాడును, తేలికగా నుండును, బలమునిచ్చును, రుచిగా నుండును.

MADE ONLY BY
Carr's of Carlisle
ENGLAND

© C556

పజలకు లివర్ బ్రదర్సు
వారి సందేశము
సం. 2 దు.



ఈ మధ్య జత దోవతుల ధర రూ. 3–8 నుంచి రూ. 12–0 వరకు పెరిగిన విషయము వార్తాపత్రికలద్వారా మనము తెలిసికొంటిమి, గాని తొందరలో బట్టల ధరలు తగ్గేసూచనలు కనబడుచున్నప్పటికిన్నీ, ముఖ్యమైన బట్టల ధరలు యింకాచాల యెక్కువగానే వున్నవి. కనుక యిప్పుడు బట్టలు కొనే విషయములో చాల జాగ్రత్తగా వుండవలసిన అగత్యము కలిగినది. బట్టలు తొందరగా చిడుగుటకు కారణం యేమంటే, బట్టలను పూర్వపుపద్ధతిగా బండకు వేసి బాదే చాకలి వాళ్లకు వెయ్యటం, వాళ్లు బండకువేసి బాది యే ద్రావకంలోనో ముంచటం, ఇప్పుడు ఆ పద్ధతులన్నియు వెంటనే మాని, చాకలివాళ్లు బట్టలను చేతగొట్టకుండా వుండే మార్గము, డబ్బు తక్కువయ్యే మార్గము, అవలంభించేటట్టు చూడాలి.

మొద్దుగా వుండే బట్టలకు

సన్‌లైటు సబ్బుతో బాగా రుద్దినట్లయితే మొద్దుగా వుండే బట్టలపై వుండే మురికి అంతయు పోయి బట్టలు శుభ్రపడును. బట్టలు ఎక్కువ మురికితో నిండివుంటె సబ్బుకూడా ఎక్కువగా మురికి వున్న చోటంతా బాగా రుద్దవలెను.

మీ యొక్క మొద్దు గుడ్డలను బాగా తడపండి, మురికి ఎక్కడ ఎక్కువగా వుంటే అక్కడ బాగా సన్‌లైటు సబ్బుతో రుద్దండి. సబ్బు బట్టఅంతటికి అంట నివ్వండి. తరువాత బాగా పిడవండి. ఇదే ముఖ్యంగా వుతికే విధానము. మరీ మురికిగావుండే బట్టలను సబ్బుతోరుద్ది వుడకపెట్టవచ్చును. తరువాత అవసరమైతే నీలిమందు తగిలించవచ్చునుగాని బండకువేసి బాదటంగాని ద్రావకంలోవేసి కాచటంగాని చేయకూడదు.

మృదువైనటువంటివి, మృదువైన బట్టలకు

ఖరీదు కలిగి నటువంటివన్నీ బట్టలను శుభ్రపరచుటలో మిక్కిలి జాగ్రత్తగా వుండవలెను. ఒక బేసిన్‌నిండా చన్నీళ్లు వుంచి అందులో గుప్పెడు లక్సు వెయ్యండి. బాగా నురుగు వచ్చేటట్లు చేయండి. పుతకవలసిన బట్టను నురుగులో తడిపి తరువాత రెండు మూడుసార్లు పిడవండి. (లక్సు ప్యాకెట్ మీదవున్న సంగతులు బాగా తెలిసికొనుడు.)

జాగ్రత్తగా బట్టలను వుతికిన డబ్బు ఆదా చేయవచ్చును

బట్టలను శుభ్రపరచుటకు వివరించిన యీ మంచి మార్గములను చాకలివాడు అవలంభించే రాతిపేసి బాదేపద్ధతినీ సరిపోల్చి చూడండి. మంచి సబ్బును సరియైన విధముగా వుపయోగించినయెడల తప్పక డబ్బు ఆదా కాగలదు.

లివర్ బ్రదర్సు — మంచి సబ్బులు తయారుచేయుదురు
సన్‌లైటు • లైఫ్‌బాయి • లక్సు టాయిలెట్ • లక్సు లైఫ్‌బాయి టాయిలెట్ • విమ్ • మంకీ బ్రాండ్

L.COM.32-109TL

ధాన్యం దాచువారిపై అధికారచర్య

నేరస్థుల ఆచూకితెలిపిన బహుమతులివ్వబడును

కడపజిల్లా కలెక్టరు ప్రకటన

(మా విలేఖరులవద్దనుండి)

కడప, ఆగస్టు 11:—

రైతులవద్దకాని లేక ఇతర వ్యాపారుల దగ్గఱగాని ఎక్కువగా నిలువచేయబడి దాచిపెట్టబడిన ధాన్యమును కనిపెట్టి బహిరంగ మార్కెటుకు తెచ్చి విక్రయించు విషయమై నిన్న సాయంకాలము కడపజిల్లా కలెక్టరుగారి ఆఫీసులో జిల్లాకలెక్టరుగారైన డబ్ల్యు. హెచ్. మిచ్చెల్‌గారి అధ్యక్షతన క్రింద కూడిన జిల్లా అధికారులసభలో చాల కాలము చర్చజరిగెను.

కడపజిల్లా కలెక్టరుగారు ఎవరిదగ్గఱ ఎక్కువగా ధాన్యము నిలువచేయబడియున్నదో నిజమైన సమాచార మొసగినవారికి బహుమతులు ఒసగుటకై రు 500/- ప్రత్యేకింప బడినదనియు, అన్నిశాఖలకు చెందిన అధికారులెల్లరు ఈ విషయమై ప్రత్యేకముగా శ్రద్ధవహించి తనకు సమాచార మందచేయవలెననియు కోరిరి.

జమ్మలమడుగు డిప్యుటీ కలెక్టరుగారైన ఛార్‌లెస్, జాక్‌గారు జమ్మలమడుగు, పులివెందుల తాలూకాలలో ధాన్యము లేనందువలన ప్రజలు చాల కష్టపడుచున్నారని చెప్పిరి. శ్రీ గంగాధరశిబగారు రాయచోటితాలూకాలో పలుగ్రామములో ప్రజలు దేవదారి ఆకు తినుచున్నారని తెలిపిరి.

చెరువులకు మరమ్మతుచేయువలె ననుసూచన

తినుధాన్యమును ఎక్కువగా ఉత్పత్తి చేయువిషయమై చర్చించుచూ కడపజిల్లా బోర్డు ప్రెసిడెంటుగారైన రావుసాహెబ్ పి. రాఘవరెడ్డిగారు జిల్లాలో చెడిపోయిన పెద్దపెద్ద చెరువులను మరమ్మతుచేయుచో ధాన్యము ఎక్కువగా పండించుటకు ఎక్కువ అవకాశము లభించుననియు, చాపాడకాలువ చక్కగా మరమ్మతు చేయనందున రైతులకు నీరు లభింపక భూములపాసుకు ఆటంకముగా యున్నదనియు చెప్పిరి. జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరుగారు కడప కర్నూలు కాలాలలో ప్రతిసంవత్సరము జనవరి మొదలు మేనెల 15 తేదివరకు నీరు విడుచుటకు ఏర్పాటుచేయుచో రెండవపైరు పండించుటకు అనుకూలపడునని చెప్పిరి. ఇదియునుగాక రైతులకు పచ్చిఆకు ఎరువు లభించుటకై సమీపమున ఉండు కొండలనుండి రైతులకు ఆకు ఒసగుటకు జిల్లా ఫారెస్టు అధికారి అనుమతి ఇవ్వవలెనని కోరబడెను. కాన్ఫరెంసులో పైనదెలిపిన సలహాలన్నియు అంగీకరింపబడెను.

దిఫెన్సుబాండులు కొనిపించుటకు ప్రోత్సాహము

చెలామణిని తగ్గించువిషయము చర్చింపబడి జిల్లాలోయుండు ధనవంతులెల్లరు వారి ఆదాయమునుండి రు 100 కి 5 మొదలు 10% వఱకు డిఫెన్సుబాండులను కొనుటకు ప్రోత్సహింపవలెననియు, అన్నిశాఖలకు సంబంధించిన అధికారులెల్లరు (పోలీసుశాఖవారు తప్ప) నిర్బంధములేకుండా ప్రజలను తమ ఆదాయములోనుండి పై చెలిపినరీతి డిఫెన్సు సర్టిఫికెట్లు కొనునటుల ప్రోత్సాహపఱచవలెనని తీర్మానింపబడెను. జిల్లాకలెక్టరుగారు ఇందువిషయమై ఏలాటినిర్బంధము ఉండకూడదనిరి.

ఆకుఎరువుకు ఫీజు

రావుసాహెబ్ పి. నారాయణరెడ్డిగారి ప్రశ్నకు జిల్లాఫారెస్టు ఆఫీసరుగారు బదులు చెప్పుచూ ఎరువుకై ఉపయోగించు ఆకు కొండలనుండి కోయుటకు జిల్లాఅంతయు ఫారెస్టు డిపార్టుమెంటువారు పండ్రెండు అణాలు మాత్రమే ప్రజలనుండి వసూలుచేయవలెను కాని అంతకన్న ఎక్కువగా వసూలు చేయుటకు అధికారములేదని చెప్పిరి.

పెనుకొండలో పంటలస్థితి

పెనుకొండ, ఆగస్టు 8:—

ఈ తాలూకాలో గడచిన మేనెలలో చెరువులకు కొంతనీరు వచ్చియుండినందున చెరువులక్రింద రాగి, జొన్న, వాటియుండిరి. కాని యిప్పటివరకు వర్షములానందున ఈ పంట వాడిపోవుచున్నది. మరికొన్ని చెరువులక్రింద పంటలకు 15 దినములు నీరుమాత్రమే వచ్చినది. ఈ వారములోపల వర్షములానియెడల వేసినపైరు అంతయు చెడిపోవును. అయినపంటకూడా తృప్తికరముగా లేదు.

నీటికరవు

ఈ యూరియందు త్రాగునీటికి యీయూరి చెరువే ఆధారము. నీరు గుంతలలో మాత్రము కొంచెముగా నున్నది. ఆనీరు త్రాగుటవలన అనారోగ్యం కలుగుచున్నది. సుమారు 1½ సంవత్సరములనుండి వర్షములేనందువల్ల భావులలోనీరు చాలా తగ్గినది.

ఈ యూరియందు నానాటికి బిచ్చగాండ్ల సంఖ్య విపరీతముగా పెరిగిపోవుచున్నది.

చీరాలలో బియ్యం కొనుగోలు

అధికారుల తనిఖి

(మా విలేఖరులవద్దనుండి)

చీరాల, ఆగస్టు 11:—

బెజవాడనుండి గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరుగారు నిన్న ఈవూరువచ్చిరి. పేరాలలో మూడు బియ్యం ఫ్యాక్టరీలలో సుమారు 1982 బియ్యంబస్తాలను బస్తా ఒక టెంటికి రూ 23-1-0 ధరకు కొనిరి. ఈ రేటు ప్రకారం ఫ్యాక్టరీవారులకు అధికంగ నష్టం వచ్చిన దని తెలియుచున్నది. ఆఫీసరుగారు చీరాలలోని ఫ్యాక్టరీకి పోగా అక్కడ యజమాని లేనందున అక్కడయున్న సరుకు నిల్వ తేల్చుకొనిరి. సదరు సరకు తనకు తెలియకుండా అమ్మగూడదని ఉత్తరువులు చేసివెళ్లిరని తెలియుచున్నది. తరువరి ఆఫీసరుగారు కారంచేడువెళ్లిరి. అక్కడ ఒక ఫ్యాక్టరీలో పైచెప్పినధరకు సుమారు 1700 బస్తాలు బియ్యం తీసుకొనిరి. రెండవఫ్యాక్టరీకిపోగా అక్కడ యజమాని లేనట్లున సరుకునిల్వచూడగా 2500 బస్తాలయున్నట్లును సదరుసరుకు వారి అనుమతి లేనిదే అమ్మగూడదని ఉత్తరువుచేసినట్లు తెలియుచున్నది.

ధర్మవరం తాలూకాలో క్షామ కేంద్రాలు

ధర్మవరం, ఆగస్టు 10:—

ఈ తాలూకాలో తాడిమరి మాల్యవరము బత్తలపల్లె గ్రామముల ప్రాంతముల క్షామనివారణ కార్యములు జరుగుచున్నవి. ఈ ప్రాంతమున గూడ కూలిచేయువారలు దినక్రమమున అతిశయించుచున్నారు. దాదాపు 9 వేలమంది యిప్పటికి పనిచేయుచున్నారనియు బత్తలపల్లె దగ్గర త్వరలో వంటశాల ప్రారంభింపబడుననియు తెల్పినది.

కర్నూలు రెడ్‌క్రాస్ క్షామనివారణ ఉపసంఘం

కర్నూలు, ఆగస్టు 11:—

కర్నూలుపట్టణ వర్తకసంఘ సమావేశంగత ఆదివారం సాయంత్రం శ్రీయుత ఇల్లూరి సుబ్బన్నగారి అధ్యక్షతను జరిగెను. సంఘ సంయుక్త కార్యదర్శియగు శ్రీయుత ఎల్. ఎస్. గుప్తగారు రెడ్‌క్రాస్ సంఘము క్షామ నివారణ ఉపసంఘమునకు అధ్యక్షురాలుగా నున్న శ్రీమతి రాజం శివరామ కృష్ణసతిగారు క్షామనివారణ గురించి వ్రాసిన ఉత్తరమున చదువుచు వివిధ ఫామిన్ క్యాంపులలో సుమారు 35,000 కూలీలు పనిచేయుచున్నారనియు, 7000 శిశువులకు నూనె, బట్టలు మొదలగునవి సరఫరాచేయుటకు కనీసం ఒక లక్షరూపాయలైనను కావలసియున్నది గాన వర్తకులెల్లరు చందాలు యివ్వవలసినదని కోరిరి.

వర్తకసంఘ కార్యదర్శియగు శ్రీయుత పేరాల కొండయ్యగారు క్షామక్యాంపులలో కూలీలు పడుచున్న అగచాట్లను వివరించి సుమారు 2800 రూపాయలు వాగ్దానము చేయబడెను. శ్రీరామకృష్ణ వెంకటేశ్వరి బిన్నింగ్ ఫ్యాక్టరీ తరపున శ్రీయుత సోమాశేషయ్యగారు 200 రూపాయలును, కశిరెడ్డి వెంకటరెడ్డిగారు 100 రూపాయలు ఇచ్చిరి.

తాడేపల్లిగూడెంనుండి ధాన్యం ఎగుమతి

తాడేపల్లిగూడెం, ఆగస్టు 11:—

యిచ్చటినుంచి సుమారు 1100 టన్నుల బియ్యము మద్రాసు ప్రాంతములకు గ్రెయిను పర్చేజింగు ఆఫీసరుగారిచే రవాణా చేయబడెను.

పొన్నూరు

ఆగస్టు 11:— పొన్నూరులో కిర్సనాయలు లేమనింగు 14 వ తేదీ నుంచి నిడుబోలులో కిర్సనాయలు లేమనింగు సెప్టెంబరు 1 వ తేదీ నుంచి ప్రవేశపెట్టురు రన తెలిసినది.

ఉద్యోగం విడిచిన పోలీసు కాన్స్టేబిలుకు శిక్ష

రాజమహేంద్రవరము, ఆగస్టు 11:—

రంపచోడవరం పోలీసు స్టేషనుకు జెందిన శ్యామసుందర పడే అను పోలీసు కనిస్టేబులుపై, 1942 నవంబరు 16 వ తేదిని, ఉద్యోగము విడిచిపెట్టి వెళ్లిపోయినందులకు గాను, ఎసన్సియల్ సర్వీసు మెంటినెన్సు ఆర్డినెన్సుక్రింద కేసుపెట్టిరి. ఈ కేసును విచారించి రాజమండ్రి సబు డివిజనలు మేజస్ట్రేటుగారు 1943 ఏప్రిలులో ముద్దాయికి ఒకమాసము కఠినశిక్షను, 50 రూపాయలు జరిమానాను. జరిమానా యివ్వనిచో మరియొక 6 వారములు కఠినశిక్షను విధించిరి.

ముద్దాయి తూర్పు గోదావరిజిల్లా శేషన్న జడ్జిగారివద్ద అప్పీలు చేయగా, యీ నెల 10 వ తేదిని తీర్పు చెప్పిరి శేషన్న జడ్జిగారు శిక్షను ఖాయపరచిరి.

కీ॥శే॥ ఆకొండి వెంకటరత్నంగారు

రాజమహేంద్రవరం, ఆగస్టు 8:—

నీలేశ్వరింగ పురమందిరములో సుమారు అర్ధశతాబ్దము గుమాస్తాగా పనిచేసిన శ్రీ ఆకొండి వెంకటరత్నముగారు 5 వ తేదీ రాత్రి వారి స్వగృహమున చనిపోయిరి. చనిపోవునప్పటికి శ్రీ వెంకటరత్నముగారి వయస్సు 65 సంవత్సరములు.

ఈ వారపు చిత్రాలు

అరవం:
పారగన్—"కుబేరా కుచేల"
ప్రభాత్—"శివకవి"
వెల్లింగ్టన్—"శివకవి"
సాగర్—"మంగమ్మ శపథం"
క్రౌన్—"మంగమ్మ శపథం"
సరస్వతి—"కన్నగి"
కినిమా సెంట్రల్—"వనమోహిని"
సన్—"ఆరాచ్చిమణి"

హిందీ:
గెయిటీ—"కన్యారాబాబ్"
బ్రాడ్వే—"ప్రార్థన"
స్టార్—"కిస్ మెట్"
పెలెస్టు—"నిర్దోష"

ఇంగ్లీషు:
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—"I Married A Witch"
మినర్వా—"Virginia City"
రాక్సీ—"Wake Island"
న్యూగ్లోబ్—"Star SpangledRhythm"
వెస్టుఎండ్—"The Smiling Ghost"
కాసినో—"For Me & My Gal"

చంద్రగ్రహణము

15-8-43 తేదీ

తణుకు, ఆగస్టు 12:—

జ్యోతిషాచార్య- ప్రొఫెసర్ యం. వి. మూర్తిరాజుగారి రిట్లు వ్రాయుచున్నారు:—

శ్రీ స్వభాను సంవత్సర శ్రావణ శుద్ధ పూర్ణిమ ఆదివారం రాత్రి ధనిష్టా నక్షత్రయుక్త వృషభలగ్నమునందు సూర్యాస్తమయాది ఘ 12-47 విఘడియలకు అనగా 15-8-43 తేదీ రాత్రి గం 12-41 నిమిషముల 48 సెకండులకు గ్రహణము ప్రారంభమై తెల్లవారు ఝామున గం 3-38 ని 36 సెకండ్లకు విముక్తిపొందును. చంద్రబింబమున కుత్తరభాగమున ఈశాన్యవైపుగా గ్రహణము ప్రారంభమై వాయవ్యదిశగా మోక్షము పొందును. 1/15 వంతు బింబము మిగిలియుండును. ఆనాడు ఆకాశము మేఘావృతమై ఆంధ్రదేశమునకు దక్షిణభాగమున కొన్నిచోట్ల స్పష్టముగా కనుపించకపోయినను ఉత్తరభాగమున మాత్రము చూచుటకవకాశము గల్గును. స్వల్పవర్షము కురియుటకూడా తటస్థించును.

రెండవ ఝామున గ్రహణమగుటవలన పగలు రెండు ఝాములలోపల నిత్యభోజన ప్రత్యాబ్దికాదులు జరుపుకొనవలయును.

మదరాసు రేడియో

(14-8-1943 శనివారం)

(వి. యం. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 డి. రామతిలకం. మ. 1-0 పిల్లలకై తమిళమున ప్రసారం. 2-5 ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు (ఫిడేలు) 2-10 డి. రామతిలకం 2-30 జంత్ర సమ్మేళనం 3-0 నుండి 3-30 రికార్డులు.

5 సా. 4-30 పిల్లలకై ఆంగ్లమున ప్రసారం 5-0 రికార్డులు. 5-30 వాద్యసంగీతం. 6-15 రికార్డులు. 7-0 సి. టి. శ్రీనివాసమూర్తి (మురళి) 7-45 చెంబై వైద్యనాథభాగవతరు (గాత్రం), ద్వారం వెంకటస్వామి నాయుడు (ఫిడేలు), కే. రామనాథన్ (మృదంగం), విల్వాద్రి అయ్యరు (ఘటం) 10-0 రికార్డులు.

(48.78 మీ) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

మ. 1-0 నుండి 2-0 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు. 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె.

(41.27 మీ) సా. 4-30 నుండి 6-15 మదరాసు 1 లో వలె. 7-0 శత్రుప్రచార పరిశీలన - యస్. జగన్నాత్. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(48.78 మీ.) రాత్రి. 9-30 రికార్డులు. 10-0 నుండి 10-30 సి. టి. శ్రీనివాసమూర్తి (మురళి)

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 13:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిప్పప్ ఆఫీసురకం	
,, ,, ,,	81-9-0 81-14-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	ప్లాపులేదు
ఎక్స్‌పెల్లర్	168-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	15-10-9
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	195-0-0
చక్కెర	
కాన్పూరు	43-15-3 46-5-9



అతడు టీ మీద ఆధారపడతాడు

యదార్థంలో భారతీయ నావికునకు "టీ" అంటే చాలా యిష్టం. గంటల తరబడి నిద్రలేకుండా కానరాని అనేక ప్రమాదాలకు యెదురు నిలువవలసిన అరదు—తన బలమైన సన్మిత్రము—"టీ" మీద యెక్కువ ఆధారపడవచ్చును. అది అతనిని యెప్పుడూ దూరవిడువదు. ఉద్రేకాన్ని బలాన్ని ప్రసాదించేదేయైనా దేహానికీ మనస్సుకు యెంతో విశ్రాంతిని యిస్తూ, అది, భారతీయ నౌకాశ్రయానికు చెందిన వీరులు ఆకాంక్షింపదగినదిగా వుంటుంది.

వారి పద్ధతిని అనుసరించండి: ఇండియా టీ త్రాగి, యుద్ధంవల్ల యేర్పడిన ఆ వొత్తిడిని విసుగుదలను పదలించుకోండి.

ఒత్తిడి సమయములలో
ఇండియా టీ త్రాగండి

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది I. K.—183

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది



ఉత్తేజకరమైనది
నేదదీర్చును

జాకూజు, తెల్లని లేబిల్ అండి

LTK 328



నాణ్యతనమే యెప్పుడూ ప్రధానమైనది.

టోష్ టీ

RANIPEN
KALES SALES ASSOCIATION
FORT

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురశువాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిస్యూచేయబడి చందావేయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30-6-48) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- ల నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరి.

ఆయుర్వేద వైద్యులకు



మా ఔషధాలు శాస్త్రోక్తముగను, అనుభవసిద్ధముగనుతయారు చేయ బడుటచే మంచి గుణవంతిరముగా నుండును. వైద్యులకు, పెద్ద ఆర్డర్లు యిచ్చువారికి మంచి కమీషన్ యివ్వబడును. భస్మములు, సిందూరములు లేహ్యములు, ఆసవారిష్టములు దొరుకును. వ్యాపారులను, వైద్యుల ధరల పట్టీకొరకు వ్రాయుడు. (నెం. 2. చరకాశ్రమం, 5 అగ్రహారం - గుంటూరు.

ఆధిక్యత

చూపులకు అందమూ, ధారణ యోగ్యత, మన్నిక, గట్టితనమూ

సౌందర్యమును పెంపొందించుటలో సాటిలేని



మంచి వస్త్రములు కొనగ లందులకు ఈ మార్కు గమనించండి

అరవిందు మిల్సు లిమిటెడ్,
అహమ్మదాబాదు

AV. 4

రెడీ మేడ్ దుస్తులలో మాత యారింపు

ఉత్తమమైనది!

ధరలు న్యాయమైనవి; నాగరికతయు ఉట్టిపడుచుండును!

Truthful READY MADE CLOTHES

హిందూదేశమందంతటను విక్రయింపబడుచున్నవి!

ట్రూత్‌ఫుల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మధుర.

వెంటనే బయలుదేరుటకు

ఎక్కువ లైటు, కాంతికి

Exide

(655)

స్టార్టు చేయుటకు & లైటుకు

Local Agents:—

THE GENERAL ELECTRIC Co, (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.

Post Box No. 630. : : Tele: 'OVERMATCH'

కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడుడు.

—అనుభవ—

హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త:-డాక్టరు బి. యల్. నారాయణరావు. ఆంధ్రభాషలో వెలువడిన ప్రథమ పశువైద్య గ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలే గాక ఆయుర్వేద, అల్లోపతి, చికిత్సలును తెలుపబడినవి. ఇయ్యది హోమోపతి మెడికల్ కాలేజి వారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్, చోడవరం. S. O. కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.



స్టేట్ కౌన్సిలులో ఆహారసమస్య

(1-వ పేజి తరువాయి)

నిచ్చిరి. ఈ సలహాను ప్రభుత్వమువా రంగీకరించిరి.

స్వేచ్ఛా వాణిజ్యమువల్ల బెంగాలుకు కలిగిన లాభముగాక, ఇండియా ప్రభుత్వమువారు జనవరి 1 తేదీనుండి జూలై 31 తేదీ వరకు రోజుకు ఆహారపదార్థములతో నిండిన ఒక రైలుకంటె యెక్కువ పంపిరి. బెంగాలులో పంటలు బాగుగాపండునని సూచనలుకలవు. బెంగాలులో పండు బియ్యము 6 కోట్ల ప్రజలకు 90 రోజులకుపైగా సరిపోవును. ఇదిగాక మార్చబడిన ప్రాతిపదికన్లనుసరించి కేంద్రప్రభుత్వమువారికి గల మిగుళ్లలో బెంగాలుకు కావలసిన ఆహారధాన్యములలో 100 కి 86 వంతులు ఇండియా ప్రభుత్వంవారు పంపెదరు.

పంటనంతటిని ప్రభుత్వం కొనవలెను

కొనుగోళ్లు విషయమై ప్రభుత్వంవారు ప్రస్తుతము అవలంబించుచున్న పద్ధతిని రాయ్ బహద్దూర్ లాలా రామశరణదాసుగారు నిరసించి, పంట నంతటిని ప్రభుత్వంవారు కొని, ఒక ఉపసంఘమువారి సలహాతో నమసరించి పంచవలెనని చెప్పెను. పంచుటలో ప్రజల సహకారము గైకొనవలెనని ఆయన కోరెను.

ఎం. ఎన్. దలాల్

దలాల్‌గారు రిట్లు చెప్పిరి:—

దేశములో ఆహారస్థితి చాలా విషమముగా నున్నది. ఆహారమునకై దొమ్మీలాటలు ప్రారంభమగునో చాలా ఉపద్రవము కలుగును. ఈ దుస్థితికి కారణము దాచుటయని ప్రభుత్వమువారనుచున్నారు. కాని సంవత్సరములో ఆరు నెలలు దాచు నాచారము దేశములో పూర్వము నుండి యున్నది. విపరీతధరలు యీ ఆచారమునకు దోహదమొసంగినవి. రహస్యముగా జరిగిన ఢిల్లీసభ అనిశ్చితమను తీర్మానములు చేసెను. మిగుళు రాష్ట్రములు లోటురాష్ట్రములకు సహాయము చేయుదలచుటలేదు సింధుప్రభుత్వంవారు కోటి రూపాయల లాభము సంపాదించిరి. ఇన్నికోట్ల ప్రజల సురక్షణపాలనచున్నప్పుడు ప్రభుత్వమువారు రాష్ట్రీయ స్వాతంత్ర్యము విషయమై ఆలోచింపరాదు. రవాణకు నాటలు లేవనుచు చెప్పరాదు. ఆహారధాన్యములను, వ్యవసాయాభివృద్ధికవసరమగు యంత్రములను యితర దేశములనుండి దిగుమతి చేయవలెను. జమీందార్లు సరుకు బయటబెట్టునట్లు చేయుటకు ప్రభుత్వమువా రెక్కువ బంగారు, వెండి యివ్వవలెను.

పంజాబులో స్థితిగతులు

సర్ భూటాసింగుగారిట్లు చెప్పిరి:—

లోటు రాష్ట్రములు ఏజంట్లు పంజాబుకు వచ్చి మణుగుకు 10 రూపాయల చొప్పున గోధుమలు కొనుచున్నారు. వీనిని చేరవేయుటకు మణుగుకు 2-8-0 ఖర్చగును. కలకత్తాలో గోధుమపిండి మణుగు 35 రూపాయలపైగా నమ్ముచున్నదని తెలియుచున్నది కొనుగోలుదారులను అమ్మకందారులను గల వ్యత్యాసము యెవరికి దెందుచున్నది? ఇతరులు లాభములు పొందుటకుగాను తక్కువ ధరలకు పంజాబువారు ధాన్యమునమ్మ యిష్టపడరు. ప్రాణావశిష్టులను ప్రజలకు కొన్న ధరకు అమ్మునట్లు చేయుటకు ధరలనంకుశాలు చేయుయో పంజాబువారు సంతోషపూర్వకముగా బెంగాలుధరలకంటె చాల తక్కువ ధరల కమ్మెదరు. పంజాబునందలి రయితులు లాభములకై ధాన్యము దాచుచుండిరను ఆరోపణ నిజముకాదు. రవాణా యిబ్బందులవల్ల ధాన్యము పంజాబులో నిలిచిపోవుచున్నది. ఈ ఆటంకములు తొలగిన్నా సాధారణ వాణిజ్యమార్గములలో స్వేచ్ఛా వాణిజ్యము నెలకొల్పవలెను.

బెంగాలును కరువుప్రాంతంగా ప్రకటింపవలెను

ఎస్. కే. రాయ్‌గారు బెంగాల్ ప్రజలు పడుచున్న దురవస్థలను వివరించి కోస్తా జిల్లాలలో 'నిరాకరణవిధానమే' యిందుకు కారణమనియు, దాచబడినధాన్యము లేనప్పుడు దానిని వైకిదీయు ప్రయత్నము వ్యర్థమనియు చెప్పెను. బెంగాలుకు జెంటస్టేట్ ఆహారపదార్థములు పంపుటకు క్రొత్తఆహారశాఖసభ్యుడు యేర్పాట్లు చేయవలెననియు, బెంగాలులో కరువు పేర్పడినట్లు ప్రకటింపవలెననియు రాయ్‌గారు కోరిరి.

సర్ హిసాముద్దీన్ గారు మాట్లాడుచు దేశమంతట క్రమక్రమముగా స్వేచ్ఛావాణిజ్యము నెలకొల్పి ధరలు తగ్గింపవలెననియు, ప్రజలకు ఆహారమందజేయు బాధ్యత కేంద్రప్రభుత్వమువారి దనియు, దేశమునందలి 20 లక్షల సైనికులకు ఆహారమిచ్చు బాధ్యత భారతదేశముపై నున్నదనియు చెప్పెను.

మద్రాసురాష్ట్రములో దుస్థితి

సర్ డేవిడ్ దేవదాసుగారిట్లు చెప్పిరి:-

దేశములో ఆహారము తక్కువ కావడియు, ధాన్యము దాచుటవల్ల నిష్కర్షలు పేర్చుచున్నదనియు యింతవరకు ప్రభుత్వమువారు తెలచుచుండిరి. దాచబడిన సాకు లెక్కడున్నవి? వానిని ప్రభుత్వమువారు కనుగొని దాచువారిని శిక్షించిరా? మలబారులోను, మద్రాసురాష్ట్రము నందలి యితర జిల్లాలలోను కలరా వ్యాపించియున్నది. తిన తిండి లేకపోవుటచేత చాలామంది ప్రజలు రోగములవాత బడుచున్నారు. ప్రభుత్వమువారు ప్రతివస్తువు పేరుపెట్టుడాక, నిబంధనలకు కట్టుబడియుండక ఆహారమును యితరదేశములనుండి దిగుమతి చేయవలెను.

సర్ ఏ. పి. పాత్రోగారు మాట్లాడుచు, గ్రామసీమలయందలి ప్రజలు పడుచున్న యిబ్బందులను ప్రభుత్వసభ్యులు గ్రహింపలేదనియు, గ్రామసీమలయందలి దుస్థితిని బాపుటకు ప్రభుత్వమువారు వెంటనే చర్యగైకొనవలె ననియు చెప్పెను. ప్రజలు యిబ్బంది పడుచుండగా స్వలాభమునకై కొందరు యత్నించుచున్నందుకు ఆయన సంతాపము వెలిబుచ్చెను.

సర్ జోగీంద్రసింగు ప్రత్యుత్తరము

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు విద్య, ఆరోగ్య, భూశాఖసభ్యుడగు సర్ జోగీంద్రసింగుగారిట్లు చెప్పిరి:—

అన్నిరాష్ట్రములు కలిసి సాధారణ సమయములయందువలె ఉత్పత్తి నధికము చేయుటకు ప్రయత్నింపవలెను. మిగులు రాష్ట్రములు సాధారణ సమయములకంటె యెక్కువ వినియోగింపరాదు. ఇట్లు చేసినగాని మిగులు ప్రాంతములనుండి లోటు ప్రాంతములకు ధాన్యము సరఫరా యగు అవకాశ ముండదు. బలవంతముగా చర్యగైనచో వినియోగము హెచ్చును. ఉత్పత్తి తగ్గును.

ధరలు పెరిగినవని మన మనుచున్నాము. రేజ మేమన, విద్యాధికులమగు మన మన గ్రామములయందలి స్థితిగతులను అభివృద్ధిపరుచుటకును, నవీన పద్ధతులతో ఉత్పత్తి జరుగుటకును కించిత్తయినను చేసియుండలేదు. యుద్ధము పైకొనినది వర్తకుల సహాయముపై నాధారపడుకొంటి మనము నవీన పద్ధతులను కంట్రోలు, రేషనింగు అవలంబింపగోరుచుంటిమి. బలవంతము చేయు చర్యపై నాధారపడుచుంటిమి. ఇందువల్ల సాధారణ వాణిజ్యమార్గములు బందయి విసుగులనుండి ధాన్యాదికము నాకర్షించుటకు ప్రయత్నము వర్తకులకు లేకుండా పోయినది. విశ్వాసము గోల్పోయినవారు ఒక్క రయితులుమాత్రమే కారు. రాష్ట్రీయ ప్రభుత్వములు సంస్థానప్రభుత్వములు ధాన్యమును నిలువచేయుచు వస్తువులు యితర ప్రదేశములకు పోకుండ చేయుచున్నారు. వర్తకుల ప్రాముఖ్యము మనము గ్రహింపవలెను. పెట్టబడిధనము వృద్ధియగునట్లు చేయవలెను. వాణిజ్యమును, వర్తకమును మనము ప్రోత్సహింపవలెను. అప్పుడే మన దేశమునకు స్వతస్థానము కలుగును

ఉత్పత్తి

కేరళము మాటలవలన ఉత్పత్తి హెచ్చు. ఉత్పత్తిని హెచ్చించుటెంతో అవసరమైన 1942 నుండి మార్చినాటికి మేము స్పష్టపరిచిన మిగులు క్రొత్తగా 13½ లక్షల ఎకరములలో వరి, 1½ లక్షల ఎకరములలో గోధుమలు, 69 లక్షల ఎకరములలో జొన్న, మొక్కజొన్న వేయబడెను. తూర్పున, దక్షిణమున కాలమానము బాగుగా లేకపోవుటవల్ల పంట 8 లక్షల టన్నులు తగ్గెను. ప్రస్తుత ఆహారదుస్థితికి యిది కొంతవరకు కారణము. ఇప్పుడు గైకొనుచున్న చర్య మూలకముగా, చాలా ఎకరములలో రబీపైరు వేయుటకు, 13 1/8 లక్షల ఎకరములలో రాబీపైరు వేయుటకు ఆశించుచున్నాము. ఇందువల్ల ఉత్పత్తి హెచ్చునియు, స్థితిగతులు చాలావరకు చక్కబడునియు ఆశించుచున్నాము.

గ్రామపునర్నిర్మాణమునకై ఒక ఉపసంఘము నేర్పరచబడుచున్నది. ఈ కమిటీవారు విచారింపదగిన విషయజాబితా మా శాఖవారు తయారుచేయుచున్నారు. సాధారణ విద్యావ్యాప్తికిని, సాంకేతిక విద్యావ్యాప్తికిని విద్యా విషయక సలహాదారుడు ఒక కార్యక్రమము తయారుచేయుచున్నాడు. వ్యవసాయమునకు సంబంధించిన ఉపసంఘము నవంబరు 1 వ తేదీన పని ప్రారంభించును. ఈ ఉపసంఘముల సలహాలు కొన్ని సంవత్సరములలో పుగా అమలుచేయబడును.

ఇతరసభ్యులు

హుస్సేన్ ఇమామ్‌గారు మాట్లాడుచు ఆహారశాఖసభ్యుని మాటిమాటికి మార్చుట శోచనీయమనియు, ప్రభుత్వమువారు తమ ప్లానులను సూచింపకపోయిరనియు, ఎసుమతులు విస్తారముగా నుండెననియు ప్రభుత్వమువారు పట్టుదలతో పనిచేయుచో ఆహార సమస్యను పరిష్కరింప వీలుననియు చెప్పెను.

నాసిపూరు మహారాజకుమార్, కుమార శంకర లేచౌదరీ, పార్కర్, అలీఆమ్‌గర్, ఎన్. కె. దాసుగారలు ప్రసంగించినమీదట సభ సమాప్తమయ్యెను.

* * *

ఆహారపదార్థ చర్చకు మరియొకదినము

ఆహారసమస్యను చర్చించుటకు మరి యొకరోజు నిర్ణయింపవలెనని ప్రతిపక్షవర్గం వారు కోరినకొద్దీను నేడు స్టేట్ కౌన్సిలులో ఆహారశాఖ సభ్యుడగు జె. పి. త్రివాస్తవగారు రంగీకరించిరి.

బెంగాలులో అతిథుల కంట్రోలు ఉత్తరవు

50 మందికి మించరాదు

కలకత్తా, ఆగస్టు 12:—

భోజనపదార్థములు దొరుకుట చాలా కష్టముగా నుండేకారణమున బెంగాలు ప్రభుత్వం బొంబాయిలోవలె అనుమతి లేకుండా 50 మందికంటె యెక్కువ అతిథులకు విందొసగరాదను ఉత్తరవును అమలుపరుచుటకు నిశ్చయించి యున్నట్లు తెలుస్తున్నది.

రూజువెల్టు చర్చిలుగార్లకు విన్నపం

కలకత్తాలోను బెంగాలులోను ఆహార పరిస్థితి అత్యంత హీనముగా నుండుటచేత అమెరికా ఆస్ట్రేలియాలనుండి బెంగాలుకు కాయధాన్యాలు పాలు పిండి మున్నగు ఆహారపదార్థాలు స్టీమర్లలో రవాణా చేయుటకు దయతో ఏర్పాటు చేయాలని అమెరికాలో సమావేశమగుచున్న రూజువెల్టు చర్చిలుగార్లకు ఒక విన్నపం పంపాలని కలకత్తా కార్పొరేషనులో ఒక తీర్మానము ప్రతిపాదించుటకు నోటీసు యివ్వబడినది. ఈ విషయమును ఆలోచించటానికి ప్రత్యేకసభ జరపాలని 12 మంది సభ్యులు కోరియున్నారు.

పరిహద్దు రాష్ట్రంలో ముస్లింలీగు విజయం

జిన్నాగారి అభినందనాలు

బొంబాయి, ఆగస్టు 18:—

సరిహద్దురాష్ట్ర ఉపఎన్నికలలో ముస్లింలీగు అభ్యర్థులు నూటికి నూరుపాళ్లు విజయం కొంచినందుకు ముస్లింలీగు నాయకుడైన జిన్నాగారు బొంగళేజు ఖాన్, జమాల్ ఖాన్ గార్లకు ధన్యవాదాలు అంపినారు. ఇందువల్ల సరిహద్దురాష్ట్రంవారు ముస్లింలీగు ప్రతిష్ఠను అతిశయింపచేశారనీ, త్వరలోనే పాకిస్థానాన్ని సాధించగలమనీ, ముసల్మానులు యావన్మందీ విశ్వాసాలు లేక ముస్లింలీగుక్రింద పనిచేయవలసిందనీ జిన్నాగారు సందేశం అంపారు.

బార్డోలీ రెల్వేస్టేషనులో నాటుబాంబు

సూరత్, ఆగస్టు 13:—

ఒక నాటుబాంబు బార్డోలీ రెల్వేస్టేషను బరుగుకొడ్డిలో ఆగస్టు 9 వ తేదీ ఉదయం ప్రేలెనని ఒక స్థానికపత్రిక ప్రకటనవల్ల తెలిసినది. కొంతనష్టముకూడా ఏర్పడెను.

ఒకమనుష్యుడు ఆగస్టు 9 వ తేదీన దేశరక్షణ నిబంధన 129 క్రింద అరెస్టుచేయబడినట్లు బార్డోలీనుండి మరొకవార్త తెలుపుచున్నది.

నవసారిలో ఒక యింటియందు ఎవరో ఒకవ్యక్తి వదిలివెళ్లిన మూటయందు ఒక పిస్తోలు కొన్నితోటాలు కన్పించెను. ఆ సందర్భమున పోలీసులు వాపీలో కుడుబదీన్ హుసేను అను వానిని అరెస్టుచేశారు.

ఇంగ్లాండు పై శత్రువిమానదాడి

23 మంది మనిషోయిరి

లండను, ఆగస్టు 12:—

ఇంగ్లాండు నైఋతిభాగమున ఒకకోస్తా పట్టణమీద నిన్నరాత్రి శత్రువిమానాలు శీఘ్రముగా దాడిగావించెను. కొప్పచేలుడు బాంబులు, నూనె బాంబులు వేయబడెనట. క్షిపణకోస్తాలో మరికొన్నిచోట్లనూ బాంబులు పడెను. కొంత ఆస్తినష్టము కొందరికి గాయాలు కలుగుట తటస్థించెను. గాయపడ్డ వారిలో కొందరు చనిపోయిరి.

నైరుతికోస్తా పట్టణములో 12 మంది చంపబడిరనియు, అనేకులు గాయపడిరనియు తెలుస్తున్నది. దక్షిణ కోస్తా పట్టణములో 11 మంది చనిపోయిరి. ఒక శత్రు విమానము నాశనమొనర్చబడెను. శత్రు విమానాలు ఎక్కువ సంఖ్యలో వచ్చెను.

ఫ్రెంచిదాస్యవిమోచన సంఘం

నిషీ అభిమానులను తొలగించుటకు కమిటీ నియామక

లండను, ఆగస్టు 12:

ఉత్తరఆఫ్రికాలో ఆక్సిసు అభిమానులను నిషీ ప్రభుత్వాభిమానులను అను వారిని పదవులనుండి తొలగించుటకు గాను ఒక కమిటీని ఫ్రెంచి పరిపాలక వర్గమును దాస్యవిమోచన సంఘము, ఏర్పాటుచేసెను.

దానిని వేనోళ్ల పొగడి స్తుతించుచున్నారు.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను."
—కాంగ్రెస్, ఢిల్లీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు షాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ శాకూర్‌దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహాయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణి," యిటీవల ప్రకటించింది. ఒక ముసలివాడు క్వల్లాతికొండలయందు పసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పారబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. కర్మాజీ ఆ మహాత్ముని దర్శించినచదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే పస్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, వాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము,దగ్గు, కంటిపార, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము రగైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాన్ విల్లా (మద్రాసు) మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని తూకము 12 పౌలు హెచ్చెననియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాబర్టు, బాల్మాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరీలీ యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. హెచ్. కుసిమహమ్మద్, రాజాబహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియమా పేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్లనాభి, 1½ మాష భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పినూరి రేగిపండ్ల పిడకలతో పుటము చెయ్యవలెను. దానిని ఒక తులం హరతాళపర్కి, 1½ మాష భీమసేని కర్పూరముతోకల్పి నూరి మరల పైవలెనే పుటము చేయవలెను. మూడవసారి ఒకతులని శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మామచేర్చి నూరి నాల్గుపసారి ఒక తు॥ స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కపూర్ భీమసేని మామచేర్చి పుటము చేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరికిసరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పెనుమీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒకకుండలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన వెనుక తీసి ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-6 పోస్టుబిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

H. O. Shahjahanpur.

Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Booli, Delhi.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)

మా ఔషధము పోలిన యితర నకలు మందులకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at theAndhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.